News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :177 | ఖమ్మం | సోమవారం, ఆగస్టు 11, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## బనకచర్లను అడ్డుకుంటాం

### తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు కట్టి తీరుతాం

### దేవాదుల పూర్తికి ప్రాధాన్యం: భట్టి, ఉత్తమ్



తెలంగాణకు నష్టం కల్గించే బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకొని తీరుతామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం నిర్మాణాన్ని నిలిపివేయాలని ఏపీ ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ ఫిర్యాదుతో బనకచర్ల ప్రాజెక్టు అనుమతులు నిలిచిపోయాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. గోదావరిపై తుమ్మిడిహెట్టి వద్ద అంబేడ్కర్ సుజల స్రవంతి ప్రాజెక్టును కట్టి తీరుతామని.. పనులు ప్రారంభించబోతున్నామన్నారు. ములుగు జిల్లా తుపాకులగూడెం వద్ద నిర్మించిన సమ్మక్క సాగర్ బ్యారేజీ, దేవాదుల ప్రాజెక్టును ఆదివారం

వివరాలు 2లో..

- హైదరాబాదులో నీటి ముంపు ప్రాంతాల్లో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి
- హైదరాబాద్‌లో భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయం
- అమీర్‌పేట్ గంగుబాయి బస్తీ, బుద్ధ నగర్‌లో క్షేత్రస్థాయి పరిశీలన
- స్థానికులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్న ముఖ్యమంత్రి
- సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ యంత్రాంగం సూచన





## ముంపు ప్రాంతాల్లో సీఎం రేవంత్ రెడ్డి

# ఆకస్మిక పర్యటన





భాగ్యనగరంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. దీనికి తోడు వాతావరణ శాఖ మరోసారి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించడంతో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా రంగంలోకి దిగి, హైదరాబా ద్‌లోని నీటి ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించారు.

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి అమీర్‌పేట్‌లోని గంగుబాయి బస్తీ, బుద్ధ నగర్‌తో పాటు పలు లోతట్టు ప్రాంతాలను సందర్శించారు. భారీ వర్షాల వల్ల రోడ్లపైకి చేరిన మురుగునీటిని, డ్రైనేజీ వ్యవస్థను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వరద నీటితో తాము పడుతున్న కష్టాలను స్థానికులు ముఖ్యమంత్రికి వివరించారు. వారి సమస్యలను సావధానంగా విన్న రేవంత్ రెడ్డి, వీలైనంత త్వరగా శాశ్వత పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు.పర్యటన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని హైదరాబాద్ కమిషనర్‌ను, సిబ్బందిని ఆదేశించారు. నీరు నిలిచిపోయిన ప్రాంతాల్లో వెంటనే తొలగించేందుకు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అదే సమయంలో,
ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని, ముఖ్యంగా విద్యుత్ స్తంభాలు, తెరిచి ఉన్న మ్యాన్‌హోల్స్‌కు దూరంగా ఉండాలని హెచ్చరించారు.

హైదరాబాద్ నగరంలోని వరద ముంపు ప్రాంతాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం ఆకస్మికంగా పర్యటించారు. భారీ ట్రంక్ లైన్లు నిర్మించి అమీర్‌పేట వరద ముంపు సమస్యను పరిష్కరించాలని అధికార యంత్రాంగాన్ని ఆయన ఆదేశించారు. భూగర్భ వరద లైన్ల సామర్థ్యాన్ని పెంచాలని, మురుగునీటి పైపులైన్ల వ్యవస్థను పునరుద్ధరించి బస్తీల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. వెంటనే ప్రణాళిక రూపొందించి, పనులు ప్రారంభించాలని

వివరాలు 2లో..

## త్వరలోనే టాప్-3లోకి పరుగులు పెడుతున్న దేశ ఆర్థికవ్యవస్థ

### బెంగళూరు పర్యటనలో ప్రధాని మోదీ

### ట్రంప్ 'డెత్ ఎకానమీ' వ్యాఖ్యలకు పరోక్ష సమాధానం

ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలవాలనే లక్ష్యం వైపు భారత్ వేగంగా ప్రయాణిస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అన్ని కీలక రంగాల్లో వృద్ధి సాధిస్తూ ఆత్మనిర్భర భారత్ స్ఫూర్తిని సుదృఢం చేసుకుంటున్నామని అన్నారు. భారత్‌ది 'మృత ఆర్థికవ్యవస్థ' అని అమెరికా అధ్యక్షుడు ట్రంప్

వివరాలు 2లో..



## బంగాళాఖాతంలో అల్పపీడనం...
## తెలంగాణలో మరింత తీవ్ర రూపం దాల్చనున్న వర్షాలు



- ఆగస్టు 13 నాటికి బంగాళాఖాతంలో అల్పపీడనం
- హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా అతి భారీ వర్షాలు
- హైదరాబాద్‌లోని కార్యాలయాలు పనివేళల్లో మార్పులు చేసుకోవాలని అధికారుల సూచన

:ఆంధ్రప్రదేశ్ తీరానికి సమీపంలో వాయవ్య, పశ్చిమ మధ్య బంగాళా ఖాతంలో ఆగస్టు 13 నాటికి అల్పపీడనం ఏర్పడ నుందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) ఆదివారం ప్రకటించింది. దీని ప్రభావంతో తెలంగాణలో వర్షాలు తీవ్రరూపం దాల్చనున్నాయని తెలిపింది. రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ ఈ విషయంపై స్పందిస్తూ, హైదరాబాద్‌తో

వివరాలు 2లో..

## క్రీడలకు పెద్దపీట..ఫోర్త్ సిటీలో ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం



వివరాలు 2లో..

ప్రఖ్యాత భారత క్రికెటర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత సయీద్ కిర్మాణీ ఆత్మకథ 'STUMPED పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం (ఆగస్టు 10) సాయంత్రం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. తాజ్ డెక్కన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకకు ఎమ్మెల్యే గడ్డం వినోద్, మాజీ క్రికెటర్ మహ్మద్

## బెట్టింగ్ యాప్స్ కేసులో నేడు ఈడీ విచారణకు దగ్గుబాటి రానా

ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ ల ప్రయోషన్ కేసులో ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ విచారణపర్వం కొనసాగుతోంది. ఇప్పటికే పలువురు సినీ ప్రముఖులను విచారించింది. ఈకేసులో భాగంగా ( ఆగస్టు 11న ) విచారణకు హాజరు కావాలని దగ్గుబాటి రానాకు ఈడీ అధికారులు నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన రేపు విచారణకు హాజరుకానున్నారు.

వివరాలు 2లో..



## బీజేపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



- కాషాయ దళంలో చేరిన గువ్వల బాలరాజు
- హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో కండువా కప్పి ఆహ్వానించిన బీజేపీ రాష్ట్ర చీఫ్
- గువ్వలతో పాటు మరికొందరు నియోజకవర్గ నేతలు కూడా బీజేపీలో చేరిక
- బీఆర్‌ఎస్‌లో సరైన గుర్తింపు లేదనే అసంతృప్తితో ఉన్న గువ్వల
- ఆయన చేరికతో తమ పార్టీ మరింత బలపడుతుందన్న బీజేపీ నేతలు
- కొద్దిరోజులుగా కొనసాగుతున్న రాజకీయ ఊహాగానాలకు ముగింపు

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీజేపీలో చేరారు. ఆదివారం నాడు హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు బాలరాజుకు కాషాయ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. గువ్వలతో పాటు ఆయన అనుచరులు, నియోజకవర్గానికి చెందిన పలువురు

వివరాలు 2లో..

## చిన్న పట్టణాలకూ ఐటీ...
## కేసీఆర్ విధానాన్ని ముందుకు తీసుకెళ్లాలన్న కేటీఆర్

- ఆదిలాబాద్ ఐటీ టవర్ నిర్మాణంపై బీఆర్‌ఎస్ నేత కేటీఆర్ స్పందన
- చిన్న పట్టణాలకు కూడా ఐటీ విస్తరణను కొనసాగించాలని ప్రభుత్వానికి సూచన
- కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే టైర్-2 నగరాల్లో ఐటీ హబ్‌లకు శ్రీకారం
- స్థానిక యువతకు ఉద్యోగాలే లక్ష్యంగా ఐటీ టవర్ల నిర్మాణం

వివరాలు 2లో..



# ముంపు ప్రాంతాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఆకస్మిక పర్యటన

- మొదటి పేజి తరువాయి

స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్, కృష్ణానగర్, యూసుఫ్‌గూడ, మధురానగర్ నుంచి వచ్చే వరద.. రోడ్లను, మైత్రివనం కూడలిని, బస్తీలను ముంచెత్తకుండా.. నీరంతా భూగర్భ మార్గంలో వెళ్లేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. వరద నీటికి తగ్గట్టుగా నాలాలు లేక దశాబ్దాలుగా వేధిస్తున్న సమస్య పరిష్కారానికి వెంటనే అవసరమైన చర్యలు ప్రారంభించాలని జీహెచ్ఎంసీ ఇంజినీర్లను ఆదేశించారు. గత కొన్ని రోజులుగా మైత్రివనం వద్ద నడుములోతు వరద నిలవటం... కార్లు, బస్సులు అందులో చిక్కుకుపోవడం... శనివారం నాటి వానతో మైత్రివనం వెనుక ఉన్న బస్తీలు నీట మునగడంతో సీఎం నేరుగా రంగంలోకి దిగారు. బుద్ధనగర్, శ్రీనివాసనగర్, గంగుబాయి బస్తీ, గాయత్రినగర్‌లతో పాటు మైత్రివనం ప్రధాన రహదారిని పురపాలకశాఖ కార్యదర్శి కె.ఇలంబర్తి, హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్, కార్పొరేటర్ సరళ, జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులతో కలిసి ఆదివారం సాయంత్రం 4 గంటలకు పరిశీలించారు. కాలనీలు తరచూ ఎందుకు మునుగుతున్నాయని అధికారులు, స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ట్రంక్ లైన్లు వేసి వరదను పరిష్కరించే ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు.

**కుంట ఆక్రమణపై స్థానికుల ఫిర్యాదు**

గంగుబాయిబస్తీ కుంట ఆక్రమణపై ముఖ్యమంత్రికి స్థానికులు ఫిర్యాదు చేశారు. గతంలో అక్కడ కుంట ఉండేదని, వరద నీరు అందులో నిలిచేదని, ఇప్పుడు ఆ ప్రాంతాన్ని మట్టితో నింపి, పార్కింగ్ కేంద్రంగా మార్చారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆ కుంటను అంబర్‌పేటలోని బతుకమ్మకుంట మాదిరిగా పునరుద్ధరించాలని, వరద సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. కుంట అందుబాటులోకి వస్తే.. భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. బుద్ధనగర్‌లో కాలనీ రోడ్డు కంటే డ్రైనేజీ ఎత్తులో ఉండటం కూడా వరద తీవ్రతకు కారణమని స్థానికులు తెలపడంతో ఆ ప్రాంతాన్ని సీఎం పరిశీలించారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

విద్యార్థితో కలిసి నడిచిన సీఎం

అమీర్‌పేట బుద్ధనగర్ పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి వీధిలో ఆడుకుంటున్న జశ్వంత్ అనే బాలుడిని పిలిచి.. అతడితో కలిసి కొద్దిదూరం నడిచారు. అతడి వివరాలు తెలుసుకోవడంతో పాటు వరద సమస్య గురించి అడిగారు. ఏడో తరగతి చదువుతున్నానని, తన ఇంట్లోకి వరద నీరు వచ్చి పుస్తకాలు తడిసిపోయాయని అతడు చెప్పాడు. మరోసారి వరద సమస్య రాకుండా శాశ్వత పరిష్కారం చూపుతామని సీఎం హామీ ఇచ్చారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం...
# తెలంగాణలో మరింత తీవ్ర రూపం దాల్చనున్న వర్షాలు

- మొదటి పేజి తరువాయి

పాటు రాష్ట్రవ్యాప్తంగా అతి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని ఎక్స్ వేదికగా తెలిపారు. భారీ వర్షాల కారణంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు, ముఖ్యంగా పశ్చిమ హైదరాబాద్‌లోని కార్యాలయాలు ఆగస్టు 13, 14 తేదీల్లో పనివేళల్లో మార్పులు చేసుకోవాలని ఆయన సూచించారు. వాతావరణ శాఖ సూచనల మేరకు, ఆగస్టు 13న ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అక్కడక్కడా అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. అదే రోజు హైదరాబాద్‌తో పాటు ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు పడనున్నాయి. ఆగస్టు 14న ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, నల్గొండ, మహబూబాబాద్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇప్పటికే హైదరాబాద్ సహా రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. శనివారం రాత్రి కురిసిన భారీ వర్షం తర్వాత, ఆదివారం కూడా వర్షాలు కొనసాగాయి. దీంతో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు నగరవాసులను హెచ్చరించారు. అనవసరంగా బయటకు రావద్దని, ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని సూచించారు. గంటకు 10 సెం.మీ.కు పైగా వర్షం కురుస్తుండటంతో నగరాల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయని అర్వింద్ కుమార్ పేర్కొన్నారు. ఈ ఏడాది రాష్ట్రంలో వర్షపాతం సాధారణంగానే ఉందని, హైదరాబాద్ సహా ఎనిమిది జిల్లాల్లో అధిక వర్షపాతం, ఏడు జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైందని ఆయన వివరించారు.

# త్వరలోనే టాప్-3లోకి పరుగులు పెడుతున్న దేశ ఆర్థికవ్యవస్థ

- మొదటి పేజి తరువాయి

ఇటీవల వ్యాఖ్యానించిన నేపథ్యంలో ఆయన ఈ ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆదివారం బెంగళూరులో పర్యటించిన ఆయన.. రూ.15,610 కోట్లతో నిర్మించనున్న మెట్రో మూడోదశ నిర్మాణానికి శంకుస్థాపన చేసి, రూ.7,160 కోట్లతో అందుబాటులోకి తీసుకొచ్చిన మెట్రో ఎల్లోలైన్ సర్వీస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ... శత్రువులు సరిహద్దుల ఆవల ఎంత దూరంలో ఉన్నా తప్పించుకోలేరని ఆపరేషన్ సిందూర్‌తో రుజువైందని పేర్కొన్నారు. ఉగ్రవాదులకు మద్దతిచ్చే పాకిస్థాన్‌ను గంటల్లోనే మోకాళ్లపై కూర్చోబెట్టిన భారత్.. ప్రపంచానికి తన కొత్త శక్తిని పరిచయం చేసిందని ప్రధాని వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్ విజయంలో ఆధునిక సాంకేతికత ప్రభావాన్ని, మేకిన్ ఇండియా పాత్రను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. "గత 11 ఏళ్లలో ఆర్థికవ్యవస్థల్లో పదో స్థానం నుంచి టాప్ 5లోకి చేరుకున్నాం. టాప్-3లోకి ప్రవేశించడానికి వేగంగా ముందుకెళుతున్నాం. 2014లో ఐదు నగరాల్లోనే మెట్రో సర్వీసులు ఉండేవి. ఇప్పుడు ఆ సంఖ్య 24కు చేరుకుంది. 2014కు ముందు రైల్వేలో 20 వేల కిలోమీటర్లకే విద్యుదీకరణ జరగగా కేవలం 11 ఏళ్లలో 40వేల కిలోమీటర్లకు చేర్చాం. విమానాశ్రయాల సంఖ్యను 74 నుంచి 160కి తీసుకురావడం చిన్న విషయమేమీ కాదు. ఎయిమ్స్, ఐఐటీ, ఐఐఎంల సంఖ్య మూడు రెట్లు పెరిగింది. డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచలోనే అత్యధిక వినియోగదారులున్న దేశంగా అవతరించాం. ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులు, మొబైళ్లను విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి భారత్ చేరుకుంది' అని ప్రధాని పేర్కొన్నారు. కేంద్రం, రాష్ట్రాలు సమన్వయంతో ప్రయాణిస్తే వికసిత్ భారత్ లక్ష్యాలను వేగంగా చేరుకోవడానికి వీలవుతుందని ఆయన సూచించారు. అంతకుముందు కేఎస్ఆర్ బెంగళూరు రైల్వేస్టేషన్‌లో బెంగళూరు-బెళగావి వందేభారత్‌ను నేరుగా, అమృత్‌సర్-మాతా వైష్ణోదేవి కాట్రా, నాగ్‌పూర్-పుణె వందేభారత్ రైళ్లను వర్చువల్‌గా ప్రారంభించారు.

బెంగళూరు మెట్రో ఉమ్మడి ప్రాజెక్టు అయినా రాష్ట్ర వ్యయం 87.37% కాగా కేంద్రం వాటా 12.63% మాత్రమేనని, ఈ మొత్తాన్ని పెంచాలని సీఎం సిద్ధరామయ్య అన్నారు. రుణాల రూపంలో కేంద్రం ఇచ్చిన నిధులకు రాష్ట్రం చెల్లించే మొత్తం భారంగా మారుతోందని ప్రధాని సమక్షంలోనే ప్రస్తావించారు. మెట్రో రైల్లో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, కేంద్రమంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్, సోమణ్ణ, శోభా కరంద్లాజె తదితరులతో ప్రధాని మోదీ మాటామంతీ

**సామాన్యులతో కాసేపు..!**

బెంగళూరు మెట్రోలో కొద్దిదూరం ప్రయాణించిన ప్రధాని మోదీ.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ప్రయాణికులు, మెట్రో మహిళా సిబ్బందితో ముచ్చటించారు. నమ్మ మెట్రో పని విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. మరికొన్ని మార్గాల్లో మెట్రోను అందుబాటులోకి తీసుకురావాలని ప్రయాణికులు ప్రధానిని కోరారు. పైలట్ రహిత మెట్రో సంచారం గురించి బీఎంఆర్‌సీఎల్ అధికారులు వివరించారు. ఆర్‌వీ రోడ్డు మెట్రో ప్రాంగణం సౌరశక్తి ఆధారితమని తెలుసుకుని ప్రధాని సంతోషం వ్యక్తం చేశారు.

# బనకచర్లను అడ్డుకుంటాం

- మొదటి పేజి తరువాయి

వారు సందర్శించి సమీక్షించారు. అంతకుముందు ఖమ్మం జిల్లా మధిర మండలం వంగవీడు గ్రామ సమీపంలోని వైరా నదిపై రూ.630 కోట్లతో నిర్మించనున్న జవహర్ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేసి బహిరంగ సభలో మాట్లాడారు. రాయలసీమ ఎత్తిపోతల ద్వారా ఏపీ ప్రభుత్వం రోజుకు 11 టీఎంసీల నీటిని ఆంధ్రాకు తరలిస్తే 25 రోజుల్లో శ్రీశైలం జలాశయం ఖాళీ అవుతుందని, దీనివల్ల నల్గొండ, ఖమ్మం జిల్లాల రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. భద్రాచలం డివిజన్‌లోని గిరిజనులు నివసించే ఏడు మండలాలను పక్కకు పెట్టాలని నాడు సోనియాగాంధీకి విజ్ఞప్తి చేయగా పునర్విభజన చట్టంలోంచి ఆ ఏడు మండలాలను మినహాయించారని ఉప ముఖ్యమంత్రి వివరించారు. తర్వాత కేంద్రంలో అధికారంలోకి వచ్చిన భాజపా రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి తో కలిసి దొంగచాటుగా ఆర్డినెన్స్ తెచ్చాయని... గిరిజనుల రెండు లక్షల ఎకరాలను పోలవరానికి ధారాదత్తం చేశారని భట్టి ఆరోపించారు. నాటి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ నిర్లక్ష్యం, అవినీతి వల్లే కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక ఇచ్చిందని.. ఆ పార్టీ నాయకులు దీన్ని వక్రీకరించి న్యాయవ్యవస్థను అవమానపరిచేలా మాట్లాడుతున్నారని మంత్రి ఉత్తమ్ అన్నారు.

దేవాదులపై త్వరలో ఉన్నతస్థాయి సమీక్ష

దేవాదుల ప్రాజెక్టు మూడో ఫేజ్‌లో పనులు చేపట్టాల్సి ఉందని.. 2800 ఎకరాలు సేకరించాలని..రూ.67 కోట్ల పరిహారం, రూ.179 కోట్ల బిల్లుల బకాయిలున్నట్లు అధికారులు మంత్రుల దృష్టి తెచ్చారు. అసంపూర్తి పనుల గురించి ఎమ్మెల్యేలు ప్రస్తావించగా.. వాటిపై మూడు రోజుల్లో నివేదికలు ఇవ్వాలని.. పది రోజుల్లో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహిద్దామన్నారు. దేవాదుల పనులు పూర్తి చేయటానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. బిల్లుల విడుదలపై మంత్రులు హామీ ఇచ్చారు. ప్రారంభ సమయంలో దేవాదుల 38.16 టీఎంసీలతో 5.57 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ లక్ష్యంగా పెట్టుకున్నామని.. కానీ పది జిల్లాల్లోని 17 నియోజకవర్గాల్లో పది లక్షలకు పైగా ఎకరాల ఆయకట్టుకు నీళ్లివ్వాల్సిన అవసరం ఏర్పడిందన్నారు.

ఈ క్రమంలో నీటి కేటాయింపులు 38.16 టీఎంసీల నుంచి 75-80 టీఎంసీలకు పెరగాల్సి ఉందన్నారు. ఈ మేరకు సీడబ్ల్యూసీకి నివేదించామన్నారు. సమ్మక్కసాగర్ బ్యారేజీ నుంచి నీటిని తీసుకునేలా అనుమతులు పొందాల్సి ఉందన్నారు. ఇచ్చంపల్లి పూర్తికి నిధులివ్వాలని.. గోదావరి-కావేరి నదుల అనుసంధానానికి సహకరించాలని కేంద్రాన్ని కోరినట్లు, దీనిని సాధించే దిశగా ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఆయా కార్యక్రమాల్లో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణరావు, దొంతుమాధవరెడ్డి, మురళీనాయక్, రాందాస్‌నాయక్, మట్టా రాగమయి, పలు కార్పొరేషన్ల ఛైర్మన్లు, అధికారులు పాల్గొన్నారు.

# క్రీడలకు పెద్దపీట..ఫోర్త్ సిటీలో ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం

- మొదటి పేజి తరువాయి

అజారుద్దీన్, టీమ్ ఇండియా స్టార్ బౌలర్ మహ్మద్ సిరాజ్‌తో పాటు పలు క్రీడా ప్రముఖులు హాజరయ్యారు.

మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ..1983 వరల్డ్ కప్ విజయం తనకు ఎప్పటికీ మరిచిపోలేని జ్ఞాపకమని, చిన్నప్పుడు ఎల్బీ స్టేడియంలోనే క్రికెట్ నేర్చుకున్నానని అన్నారు. హైదరాబాద్ నుంచి భారత క్రికెట్‌లో మహ్మద్ సిరాజ్ ఒక గొప్ప ఐకాన్‌గా నిలిచారని ఆయన ప్రశంసించారు.

**క్రీడల అభివృద్ధికి ప్రతిష్టాత్మక ప్రణాళికలు**

ఫోర్త్ సిటీలో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్ స్టేడియాన్ని నిర్మించనున్నట్లు మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ పాలసీని త్వరలోనే ప్రవేశపెట్టనున్నారని అన్నారు. ప్రతిభావంతులైన క్రీడాకారులను తయారు చేయడం సీఎం లక్ష్యం అని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు.క్రికెట్‌లో అపార సేవలందించిన సయీద్ కిర్మాణీ జీవితంలోని విశేషాలను, అనుభవాలను '%ూఖవీూజుణ%' పుస్తకం లో ఆవిష్కరించారు. ఈ పుస్తక ఆవిష్కరణకు హాజరైన అతిథులు కిర్మాణీ కృషిని, క్రీడాస్ఫూర్తిని కొనియాడారు.

## చిన్న పట్టణాలకూ ఐటీ... కేసీఆర్ విధానాన్ని
# ముందుకు తీసుకెళ్లాలన్న కేటీఆర్

చిన్న పట్టణాలకు ఐటీ రంగాన్ని విస్తరించే విషయంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన కృషిని కొనసాగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ మంత్రి కేటీఆర్ ఆకాంక్షించారు.

ఆదివారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా కేటీఆర్ స్పందిస్తూ, "కేసీఆర్ ప్రభుత్వ హయాంలో టైర్-2 నగరాలకు ఐటీని తీసుకెళ్లడం మా ప్రాధాన్యతగా ఉండేది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఈ పర్యావరణ వ్యవస్థను మెరుగుపరచడానికి కృషి చేస్తుందని ఆశిస్తున్నాను" అని పేర్కొన్నారు. తమ ప్రభుత్వ హయాంలో నల్గొండ, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం, సిద్దిపేటతో పాటు ఆదిలాబాద్‌లోనూ ఐటీ హబ్‌లను ప్రారంభించామని ఆయన గుర్తుచేశారు. చిన్న, మధ్య తరహా ఐటీ కంపెనీలకు ప్లగ్-అండ్-ప్లే సౌకర్యాలు కల్పించడం, స్టార్టప్ వాతావరణాన్ని ప్రోత్సహించడం, టాస్క్ కేంద్రాల ద్వారా నైపుణ్యాభివృద్ధి అందించడం తమ లక్ష్యమని వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదిలాబాద్ ఐటీ టవర్‌ను రూ. 40 కోట్ల అంచనా వ్యయంతో మంజూరు చేసింది. నిర్మాణ వ్యయం రూ. 58 కోట్లకు పెరిగినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిధులను విడుదల చేసి పనులను కొనసాగిస్తోంది. ఈ టవర్ పూర్తయితే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని భావిస్తున్నారు. సుమారు 68,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఈ జీ+4 భవనంలో 635 మంది ఉద్యోగులు పనిచేసేందుకు వీలుంటుంది. మూడు షిఫ్టుల్లో కలిపి దాదాపు 1,900 మందికి ఉపాధి లభించనుంది. టైర్-2 నగరాల్లోని ఐటీ టవర్లలో పూర్తిస్థాయిలో కంపెనీలు కార్యకలాపాలు ప్రారంభించేలా చూసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. కంపెనీలను ఆకర్షించేందుకు మెరుగైన రోడ్లు, 24 గంటల విద్యుత్, ఫైబర్ కనెక్టివిటీ వంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. ఐటీ అభివృద్ధిని కేవలం హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా, రాష్ట్రవ్యాప్తంగా విస్తరింపజేయడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# బెట్టింగ్ యాప్స్ కేసులో నేడు ఈడీ విచారణకు దగ్గుబాటి రానా

- మొదటి పేజి తరువాయి

అక్రమ లావాదేవీలకు సంబంధించిన వివరాలు, అలాగే ఈ బెట్టింగ్ యాప్‌లతో వారికున్న సంబంధాలపై ప్రశ్నించనున్నట్లు సమాచారం. ఈ బెట్టింగ్ యాప్ ల కేసులో జూలై 23న విచారణకు హాజరుకావాలంటూ గతంలో రానాకు ఈడీ నోటీసులు ఇచ్చింది. అయితే ముందస్తు కార్యక్రమాలు, షూటింగ్స్ వల్ల హాజరు కాలేనని, తనకు కొంత సమయం కావాలని రానా ఈడీని కోరారు. దీంతో ఆయన అభ్యర్థనపై ఈడీ అధికారులు ఆగస్టు 11న కచ్చితంగా విచారణకు రావాలని తెలిపారు. ఇటీవల హీరో విజయ్ దేవరకొండ, నటుడు ప్రకాష్ రాజ్ లు ఈడీ విచారణకు హాజరయ్యారు. వారి బ్యాంక్ లావాదేవీలు, బెట్టింగ్ యాప్ ప్రమోషన్ల కోసం వారు అందుకున్న పారితోషికాలపై అధికారులు కూలంకషంగా వివరాలు సేకరించారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్లు, నిర్వాహకులతో సంబంధాలపై ఈడీ ఆరా తీసింది. బెట్టింగ్ యాప్ ప్రమోషన్లతో వచ్చిన ఆదాయం, ఆ డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందనే విషయాలపై ఈడీ ప్రధానంగా దృష్టి సారించింది. కొంతమంది సినీ ప్రముఖులు ఈ యాప్‌లకు ప్రచారకర్తలుగా వ్యవహరిస్తూ భారీగా డబ్బులు సంపాదించారని, ఇందులో అక్రమ లావాదేవీలు జరిగాయని ఈడీ అనుమానిస్తోంది. ఈ నేపథ్యంలోనే వారికి నోటీసులు ఇచ్చి విచారణకు పిలుస్తున్నారు.

ఇక, ఈ నెల 13న నటి మంచు లక్ష్మి కూడా ఈడీ విచారణకు హాజరుకానున్నారు. ఆమెకు సంబంధించిన లావాదేవీల వివరాలను కూడా ఈడీ అధికారులు పరిశీలించనున్నారు. టాలీవుడ్ ప్రముఖులు ఈ కేసులో వరుసగా విచారణకు హాజరవడం సినీ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. ఈడీ అధికారులు సేకరించిన సమాచారం ఆధారంగా భవిష్యత్తులో ఈ కేసు ఎలాంటి మలుపులు తిరుగుతుందో చూడాలి.

# బీజేపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

- మొదటి పేజి తరువాయి

నాయకులు కూడా బీజేపీ సభ్యత్వం స్వీకరించారు. కొన్ని రోజుల క్రితం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినప్పటి నుంచి గువ్వల బాలరాజు ఏ పార్టీలో చేరతారనే దానిపై తీవ్రమైన చర్చ నడిచింది. గతంలో తనపై దాడి జరిగినప్పుడు పార్టీ నాయకత్వం అండగా నిలవలేదని, తనకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని ఆయన బీఆర్ఎస్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే ఆయన పార్టీని వీడగా, తాజాగా బీజేపీలో చేరడంతో ఊహాగానాలకు తెరపడింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, దేశవ్యాప్తంగా బీజేపీకి పెరుగుతున్న ఆదరణ చూసి గువ్వల బాలరాజు పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. తెలంగాణలో పార్టీ బలోపేతానికి ఆయన సేవలను పూర్తిగా వినియోగించుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ లక్ష్మణ్, ఎమ్మెల్సీ అంజిరెడ్డితో పాటు ఇతర సీనియర్ నాయకులు పాల్గొని గువ్వల బాలరాజుకు శుభాకాంక్షలు తెలిపారు.

# జూలూరుపాడు మాల కాలనీలో ముత్యాలమ్మ పండుగ సందడి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / జూలూరుపాడు ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 10,**జూలూరుపాడు మాల కాలనీలో ఆదివారం ముత్యాలమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు, పిల్లలు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా ముత్యాలమ్మ తల్లికి చీరలు, సారెలు, గాజులు, పండ్లు సమర్పించి, ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని తల్లిని ప్రార్థించారు.మేళతాళాల నడుమ కోళ్లు, మేకలు, బోనాలు సమర్పించగా కాలనీ అంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మాల కాలనీ గ్రామ పెద్దలు మంద నరసయ్య, మంద పుల్లయ్య, జెఎన్టిహెచ్ జేఏసీ చైర్మన్ మరియు మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా రంజిత్ కుమార్, యూత్ కల్లోజి దినేష్, సభ్యులు పాల్గొన్నారు. పానితి కృష్ణవేణి, బరగడ రాణి, బరగడ రమేష్, కల్లోజి జ్యోతి, శ్రీలత, రాణి, రాణి, గంపాల సునీత, సమంధాల మహాలక్ష్మి, కల్లోజి రాజిని, మంద నర్సయ్య, కల్లోజి పకీరు, కల్లోజి రామస్వామి, కల్లోజి వెంకట్, పసుపులేటి పవన్ తదితరులు పండుగలో పాల్గొన్నారు.కాలనీ ఏకత్వాన్ని ప్రతిబింబించే ఈ



వేడుకలో ముత్యాలమ్మ తల్లికి నైవేద్యాలు, బోనాలు సమర్పించి తల్లి దీవెనలతో పండుగను ముగించారు.

# మహిళలపట్ల భక్తి, విశ్వాసాన్ని ప్రతిబింబించే పండుగ బోనాలు.

- శ్రావణమాస బోనాల పండుగ తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీక.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.
- కొత్తగూడెంలో ఘనంగా శ్రావణమాస బోనాల జాతర.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 10,**కొత్తగూడెం : మహిళల పట్ల భక్తిని, విశ్వాసాన్ని, నమ్మకాన్ని ప్రతిబింబించే పండుగ శ్రావణ మాస బోనాల పండుగ అని, మహిళల ఔన్నత్యాన్ని చాటి చెప్పేందుకు అనాదిగా జరుపుకుంటున్న బోనాల పండుగని నేటితరం సైతం రెట్టింపు ఉత్సహంతో ప్రతీఏటా జరుపుకోవడం అభినందనీయమని సిపిఐ జిల్లా కార్యదర్శి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. శ్రావణమాస బోనాల పండుగ సందర్భంగా ఆదివారం పోచమ్మతల్లి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని లేపాక్షి సెంటర్ నుంచి లక్ష్మీదేవిపల్లి పోచమ్మ తల్లి దేవాలయంవరకు బోనాలతో మహిళలు భారి ర్యాలీ నిర్వహించారు. జాతరను ప్రారంభించిన అనంతరం సాబీర్ పాషా మాట్లాడుతూ మహిళలు ఈ ఉత్సవంలో చూపించే భక్తి, శ్రద్ధ మన సంస్కృతి గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేస్తుందని, మహిళలు భక్తి శ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగలు తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయన్నారు. సమాజంలో స్త్రీల భద్రత, గౌరవం, సమానత్వం కోసం మనమందరం కలిసికట్టుగా కృషిచేయాలని, ఈ బోనాల పండుగ ప్రతి ఇంటికి 'సుఖశాంతులు, ఆరోగ్యం, ఆనందం 'తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పల్లా రాజనర్సు, రాచర్ల శ్యామ్, అభిరాం, కళ్యాణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ మండల పరిధిలోని పలు కుటుంభాలను పరామర్శించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.









**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 10.**
యాదాద్రి భువనగిరి జిల్లా.
వలిగొండ పట్టణంలో పర్యటించి ఇటీవల మరణించిన పొలెపాక కొండల్ కుమారుడు కుటుంభాన్ని, ఇటీవల మరణించిన యాట శంకరయ్య కుటుంభాన్ని, పబ్బు అండాలు కుటుంభాన్ని, పోలేపాక నర్సమ్మ కుటుంభాన్ని, రచ్చ శ్రీను కుటుంభాన్ని, ఎగ్గె నవీన్, బత్తిని స్వామి గౌడ్ కుటుంభాలను పరామర్శించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆయన వెంట మండల నాయకులు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎన్ఈసీఐ కార్యకర్తలు పాల్గొన్నారు ..

# పెబ్బేరు మున్సిపల్ సిబ్బందికి రైన్ కోర్టు లను పంపిణీ.....



**పెబ్బేరు మున్సిపాలిటీ ఆగస్టు/10 (సి కే న్యూస్)**పెబ్బేరుపట్టణ కేంద్రంలో ఈరోజు ఎండి అఫ్రోజ్ యువసేన సభ్యుల ఆధ్వర్యంలో వర్షాకాలం సందర్భంగా కష్టపడి మున్సిపాలిటీని శుభ్రపరిచే మున్సిపాలిటీ కార్మికులకు రెయిన్ కోర్టుల పంపిణీ కార్యక్రమాన్ని అఫ్రోజ్ యువసేన సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.
ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎం.డి అఫ్రోజ్ ఎంఐఎం పార్టీ పెబ్బేరు మండల అధ్యక్షులు రైన్ కోర్టులను పంపిణీ చేయడం జరిగింది.
ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీ కార్మికులు చేస్తున్న పనులను ప్రశంసిస్తూ...వారు చేస్తున్న పని కొందరికి తక్కువగా అనిపించవచ్చు కానీ పట్టణాన్ని అద్దంలా చూసుకునే బాధ్యతను వారి విధిగా చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. చిన్న పిల్లలను శుభ్రం చేసుకోవడంలో తల్లిదండ్రులు ఏ విధంగా కృషి చేస్తారో ఈ మునిసిపాలిటీ పట్టణాన్ని కూడా శు భ్రపరచడంలో తల్లిదండ్రుల పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు వారికి రైన్ కోర్టును అందజేస్తూ వారి యోగక్షేమాల గురించి తెలుసుకోవడం జరిగింది
ఇట్టి కార్యక్రమంలో అవాజ్ కమిటీ రాష్ట్ర కమిటీ మెంబర్ ఖాజా గారు, ఎంఐఎం పార్టీ పెబ్బేరు మండల ఉప అధ్యక్షుడు జాకీర్, ఎంఐఎం పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు జయరాజ్ గారు జనరల్ సెక్రెటరీ అమెర్, జాయింట్ సెక్రటరీ మస్తాన్,సలాం, అంజి, మధు, మున్సిపల్ కార్మికుల సంఘం అధ్యక్షుడు ఆయుబ్, బక్కన, రాజు, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు

# తీజ్ పండుగ ను ఘనంగ నిర్వహించిన వరంగల్ క్రాస్ రోడ్ శ్రీ రామ్ నగర్ వాసులు



**సి కె న్యూస్ ప్రతినిధి:**ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ రామ్ నగర్ వాసులు తీజ్ పండుగ ను ఘనంగ నిర్వహించడం జరిగింది.ఈ పండుగ బంజారా సంస్కృతి,సాంప్రదాయాలు మరియు ఆచార వ్యవహారాలను తెలియజేయుటకు ప్రతి సంవత్సరం శ్రావణ మాసం లో తొమ్మిది రోజులు పెండ్లి కానీ అమ్మాయిల చేత గోధుమలను బుట్టలో నానబెట్టించి మొలక వచ్చేంత వరకు ఉంచి తొమిదవ రోజు చెరువు లో నిమర్జనం చేయడం ఈ పండగ యొక్క ప్రత్యేకత.ఈ తొమ్మిది రోజులు బంజారా సంస్కృతి సంప్రదాయాలు తెలియజేయుటకు ఆటలు పాటలు బంజారా చరిత్ర ను తెలియజేయడం పాడి పంటలు సంవృద్ధి గా ఉండాలని,వర్షాలు కురవాలని మరియు అందరి ఆరోగ్యాలు బాగుండాలని బంజారా ప్రజలు కోరుకుంటారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మద్దులపల్లీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్,కమిటీ సభ్యులు మాజీ ఎం పి పి బానోత్.శ్రీనివాస్, జర్పుల.వీరన్న,బి.రామారావు,బి. వస్యా,బి.నెహ్రూ, బి.రవి,డి.లాలు,డి.రాములు,బి.శోభన్,డి.వీరన్న, మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుని జన్మదిన వేడుకలు, ముఖ్య అతిథి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి






**ఆగస్టు 10 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట పట్టణానికి చెందిన స్టాలిన్ నర్సింలు, జన్మదిన వేడుకలు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు, కేక్ కట్ చేసి శాలువాతో వారిని సన్మానించిన, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సత్కరించారు,మండల అధ్యక్షులు నవీన్ మాట్లాడుతూ ప్రజాసేవ జీవితం ప్రజలే నా కుటుంబం నిరంతరం కాంగ్రెస్ పార్టీ నాప్రాణం అంటు, చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, స్టాలిన్ నర్సింలు కు పుట్టినరోజు శు భాకాంక్షలు, వారు నిండు నూరేళ్లు జీవించాలని ఆయుఆరోగ్యాలతో సిరిసంపదలతో కుటుంబంతో సంతోషంగా జీవిస్తూ మరో జన్మంటూ ఉంటే కాంగ్రెస్ పార్టీ మన ధ్యేయంగా భావిస్తూ ఎన్ని ఒడిదలుకులు వస్తున్న వాటిని బరిస్తూ ముందుకు సాగుతూ సహనం ఓర్పుతో ఉంటూ చేగుంట మండల ప్రజల కొరకై నిరంతరం సేవ చేయాలని వారు అన్నారు, కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాలకు చెందిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, ప్రజలకు సేవ చేస్తున్న స్టాలిన్ నర్సింలు, మరో జన్మలో కూడా నీ కుటుంబంతోనే మళ్లీ జన్మించాలని మరియు జీవించాలని, మసారా నా దేవునికి కోరుకుంటున్న,ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సిహెచ్ శ్రీనివాస్, ప్రసాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్, ఉపాధ్యక్షులు ఎం శ్రీనివాస్,
మండల జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్, ఎండి ముజామిల్, కిసాన్ సెల్ అధ్యక్షులు, చౌదరి శ్రీనివాస్, ట్రెజర్, బాల్ రెడ్డి, దుబ్బాక యూత్ అధ్యక్షుడు ఉసంమ్, మండల యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్,నాయకులు అయిత పరంజ్యోతి,యూత్ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, నాయకులు సతీష్,నలిన్, నదిమ్, సల్మన్, బాబు,స్వామి, టైలర్స్ శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం... త్రుటిలో తప్పిన పెను ప్రమాదం..



**సీకే న్యూస్, తిరుమలాయపాలెం:**విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో విద్యుత్ స్తంభం రోడ్డుపై పడి పెను ప్రమాదం తప్పింది.. తిరుమలయపాలెం మండలం రావి చెట్టు తండా గ్రామంలో విద్యుత్ తీగ లాగేందుకు ఏర్పాటుచేసిన విద్యుత్ స్తంభం ఇటీవల వర్షాలకు రోడ్డుపై పడింది.. ఆ సమయంలో రోడ్డుపై జనసంచారం లేకపోవడం వల్ల ప్రాణనష్టం తప్పింది, పక్కన ఉన్న విద్యుత్ లైన్ పైపడితే విద్యుత్ తీగలు తెగి ప్రజలపై పడితే పరిస్థితి ఏంటని ప్రజలు విద్యుత్ శాఖ అధికారులపై దుమ్మెత్తిపోస్తున్నారు..అదే రోజు ఆ గ్రామంలో ముత్యాలమ్మ బోనాల పండుగ కావడంతో తృటిలో ప్రమాదం తప్పిందని చెప్పుకుంటున్నారు.. విద్యుత్ స్తంభాన్ని లోతుగా పాతకపోవడం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమని చెప్పుకోవచ్చు.. విద్యుత్ స్తంభాలు పాతటంలో విద్యుత్ అధికారులు జాప్యం చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరించడం వారి వృత్తిపై చిత్తశు ద్ధి లేదని ప్రజలంటున్నారు..

# ఎక్స్పైరీ డేట్ ముగిసిన వస్తువులు విక్రయం





**సికె న్యూస్ ప్రతినిధి కూసుమంచి ఆగస్టు 10 :**కూసుమంచి మండల కేంద్రంలో గడువు ముగిసిన వస్తువులు విక్రయానికి ఉంచిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. కూసుమంచి మండల కేంద్రంలో ఆదివారం ఓ యువకుడు ఎస్ మార్ట్ దుకాణానికి వెళ్లి కొనుగోలు చేసిన వాటర్ బోటిల్ గడువు తేదీ 25.10.24 ఉంది. అయితే ప్రస్తుత తేదీ 23.04.25 కావడంతో అది గడువు మించిన ఉత్పత్తిగా తేలింది. తక్కువ ధర ఉన్న బిస్కెట్లు, స్నాక్స్,కూల్ డ్రింక్స్, గోధుమ రవ్వ, లాంటి పదార్థాల్లో గడువు తేదీని చాలామంది పట్టించుకోకుండా పోతుండడంతో కొంతమంది దుకాణా దారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఇదే తరహాలో గత కొంతకాలంగా ఎక్స్పైరీ అయిన కిరాణా వస్తువులు విక్రయమవుతున్నట్లు సమాచారం. అయినప్పటికీ సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో వినియోగదారుల్లో అసంతృప్తి నెలకొంది.

**చట్టపరంగా నేరం...**

ఆహార భద్రత ప్రమాణాల ప్రకారం గడువు తేదీ ముగిసిన ఆహార పదార్థాలను విక్రయించడం ఎఫ్. ఎస్ ఎస్ ఏ ఐ చట్టాల ప్రకారం శిక్షార్హమైన నేరం. దీని ప్రకారం బాధ్యులపై జరిమానా లేదా జైలు శిక్ష విధించే అవకాశం ఉంది.ప్రజల ఆరోగ్యాన్ని హాని చేసే ఇటువంటి విక్రయాలను తక్షణమే నిలిపివేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**కూసుమంచిలో ఎక్స్పైరీ అయిన వస్తువులు అమ్ముతున్నారు**

వడ్తియా వెంకటేష్

కూసుమంచి మండల కేంద్రంలో నాకు దాహం వేసి వాటర్ బాటిల్ కొనుగోలు చేసేందుకు ఎస్ మార్ట్ వద్దకు వచ్చాను. అక్కడ వాటర్ బాటిల్ కొనుగోలు చేయగా వాటర్ బాటిల్ గడువు ముగిసి సుమారు నాలుగు నెలలు కావస్తున్నా, ఆ వాటర్ బాటిల్ లను విక్రయిస్తున్నారు. కూసుమంచి మండలంలో కేవలం వాటర్ బాటిళ్లు మాత్రమే కాదు, గడువు ముగిసిన కిరాణా సామానులు, ఇతర వస్తువులు అమ్ముతున్నారని ప్రజారోగ్యానికి హాని కలిగించే అవకాశం ఉందని ప్రజలు కోరుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. వినియోగదారుడు కూసుమంచి పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఎస్ మార్ట్ దుకాణంపై కంప్లైంట్ ఇవ్వడం జరిగిందన్నారు

# ఘనంగా గోలియా తండాలో బోనాలు ,కోలాహలంగా తీజ్ పండుగ





**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి , (వెంకటేష్) ఆగస్టు 10,** ఇల్లందు నియోజక వర్గం టేకులపల్లి మండలం గోలియ తండా గ్రామం లో ఆదివారం ఘనంగా ముత్యాలమ్మ కు బోనాలు సమర్పించారు . ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు బోనం ఎత్తి గ్రామదేవతకు సమర్పించారు . మహిళలు, గ్రామ ప్రజలు భారీగా మేళ తాళాలు తో డప్పు వాయిద్యాలతో డిజె లతో నృత్యం చేసుకుంటూ నాభిశీలకు , ప్రతి ఇంటి ఆడపడుచు లు భారీ ఊరేగింపుతో ముత్యాలమ్మకు బోనాలు కొబ్బరికాయలు సమర్పించారు . భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు .

ప్రకృతిని పూజించే గిరిజనుల సంప్రదాయ పండుగ తీజ్ పండుగ ను శనివారం కోలాహలంగా జరుపుకున్నారు. టేకులపల్లి మండలంలోని గోలియా తండాలో మహిళలు, యువతీ, యువకులు ఆటపాటల తో తీజ్ బుట్టలతో ఊరేగింపు నిర్వహించారు. మృగశిర ఆరంభమయ్యాక పెద్దపూసల కార్తెలో జరుపుకోవడంతో ప్రకృతి కరుణిం చి పంట పొలాలు సమృద్ధిగా పండుతాయని, వర్షాలు సకాలంలో కురుస్తాయని, మూగజీవాలకు వ్యాధి సోకకుండా దేవతలు కాపాడాతారని నమ్మకంతో పూర్వకాలం నుంచి పండుగను జరుపుకుంటున్నట్లు గిరిజన పెద్దలు తెలిపారు. యువతులు, మహిళలు ఆటపాటలతో తీజ్ బుట్టలను ఎత్తుకుని ఊరేగింపుగా ఊరి పొలిమేరకు వెళ్లి అమ్మవార్లకు ప్రత్యేకపూజలు నిర్వహించి , కుం టల్లో తీజ్‌ను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో తండాల మాజీ సర్పంచులు, మాజీ వార్డు సభ్యులు , గిరిజ న సంఘం నాయకులు, గ్రామపెద్దలు , గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# అహేతుక అంశాలతో పాఠ్యాంశాలు

- న్యూ ఎడ్యుకేషన్ పాలసీ దేశానికి అత్యంత ప్రమాదం
- కరోనా ముందు నుంచి 1800కు పైగా అంశాలు మార్పు
- జీవపరిణామ క్రమ సిద్ధాంతాన్ని మార్చి దైవత్వాన్ని చొప్పించే యత్నాలు
- బీవీకే 20వ వార్షికోత్సవ సెమినార్లో ప్రముఖ కవి, రచయిత, జీవశాస్త్ర ప్రొఫెసర్ దేవరాజు మహారాజు
- ట్రంప్, మోడీ ఫ్రెండ్సయితే మనదేశం దిగుమతులపై 50శాతం సుంకాలెందుకు: మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం




**సికె న్యూస్ ఖమ్మం ప్రతినిధి:** నూతన విద్యావిధానం దేశానికి అత్యంత ప్రమాదమని, బీజేపీ అధికారంలోకి వచ్చాక కోవిడ్ ముందు నుంచి ఇప్పటికీ 1800కు పైగా అంశాలను మార్చిందని జీవశాస్త్ర ప్రొఫెసర్, కవి, రచయిత, కవిరాజు త్రిపురనేని రామస్వామి తొలి జాతీయ అవార్డు గ్రహీత దేవరాజు మహారాజు అన్నారు. మానవశక్తి స్థానంలో దైవశక్తిని చొప్పించి అజ్ఞానం వైపు విద్యావిధానాన్ని తీసుకెళ్లే ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు. బోడేపూడి విజ్ఞాన కేంద్రం 20వ వార్షికోత్సత్సవం నేపథ్యంలో బోడేపూడి స్మారకోపన్యాసం సావనీర్ ఆవిష్కరణ సందర్భంగా సైన్స్, చరిత్ర పాఠ్యాంశాల మార్పుపై స్థానిక మంచికంటి భవన్లో బీవీకే ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన సెమినార్లో దేవరాజు మహారాజ్ మాట్లాడారు. బోడేపూడి జనంతో మమేకమై జీవించేవారని తెలుసుకున్నానని చెప్పారు. పాఠ్యాంశాల మార్పువల్ల భావిభారత పౌరులకు తీరని ప్రమాదమని హెచ్చరించారు. కరోనా ముందునుంచి 1,800కు పైగా అంశాలను కేంద్రప్రభుత్వం మార్చిందన్నారు. సహేతుకమైన అంశాలను మార్చి అహేతుకమైన అంశాలను జోడించారని తెలిపారు. ఎప్పటి నుంచో ఉన్న జాతీయ విద్యావిధానాన్ని మార్చి అసంబద్ధమైన, అవాస్తవాలతో కూడిన న్యూ ఎడ్యుకేషన్ పాలసీ-2020ని తీసుకొచ్చారన్నారు. జీవపరిణామక్రమ సిద్ధాంతాన్నే మార్చివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మానవజాతి ఈ భూమి మీదకు ఎలా వచ్చింది? అనేది తెలుసుకోకుండా జీవపరిణామక్రమాన్ని సిలబస్ నుంచి తీసివేయాలనుకోవటం అవివేకం అన్నారు. సహజ వనరుల పుట్టుక దైవశక్తి నుంచి ఉద్భవించిందని చెప్పటం మరో లోపమన్నారు. జీవులన్నీ ఒకదానిపై ఒకటి ఆధారపడి జీవించాల్సిందేనన్నారు. ఇటువంటి బయోడైవర్సిటీ అంశాన్ని పాఠ్యాంశాల్లో నుంచి తొలగిస్తున్నారని తెలిపారు. అభూతకల్పనలతో కూడిన అంశాలను చొప్పిస్తున్నారని తెలిపారు. కుంభమేళాల గురించి పాఠ్యాంశాలు పెట్టడం ఎందుకని ప్రశ్నించారు. చరిత్ర, జీవశాస్త్రాలను మార్చి అభూత కల్పనలతో కూడిన అంశాలను చేర్చుతున్నారన్నారు. హిందూరాష్ట్రంగా ఈ దేశాన్ని మార్చాలని చూస్తున్నారని, హిందూరాష్ట్రమనేది చరిత్రలో లేదన్నారు. అశోకుని కాలంలో మనదేశం బౌద్ధం, ఆ తర్వాత సువిశాలమైన దేశాన్ని మొగలులు స్థాపించారని తెలిపారు. హిందూ అనేది భౌగోళిక పదం మాత్రమేనని, మతానికి సంబంధించింది. కాదన్నారు. శివాజీ ఆస్థానంలో 40శాతం మంది అధికారులు ముస్లింలు, ఔరంగాజేబు ఆస్థానంలో అత్యధిక పాలకులు హిందువులని గుర్తుంచుకోవాలన్నారు. వైజ్ఞానిక అంశాల గురించి లోతైన అధ్యయనం జరిగిందని, కానీ వాటిని కాదని మతపరమైన, అశాస్త్రీయమైన అంశాలను పాఠ్యాంశాల్లో చొప్పించే ప్రక్రియ కొనసాగుతోందన్నారు.

### ట్రంప్, మోడీ ఫ్రెండ్సయితే భారత్పై 50శాతం పన్నులపై స్పందించరేంటి?

అమెరియా అధ్యక్షుడు ట్రంప్, మోడీ ఫ్రండ్స్ అయినప్పుడు మనదేశ ఉత్పత్తులపై అమెరికా 50 శాతం దిగుమతి సుంకాన్ని విధించినప్పుడు ప్రధాని ఎందుకు స్పందించటం లేదని తమ్మినేని వీరభద్రం అన్నారు. సీపీఐ (ఎం) శాసనసభ పక్ష నేతగా, పార్టీ కార్యదర్శివర్గ సభ్యులుగా బోడేపూడి వెంకెటేశ్వరరావు అందించిన సేవలను తమ్మినేని గుర్తు చేశారు. రాజకీయాల్లో ఎన్నడూ రాజీపడలేదన్నారు. చిర్రావూరి లక్ష్మీనారాయణ, మంచికంటి, ఏలూరి లక్ష్మీనారాయణ, బోడేపూడి కార్యాచరణ ఆదర్శనీయమన్నారు. ఏ రైతాంగం కోసమైతే బోడేపూడి వంటివారు పాటుపడ్డారో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చర్యల వల్ల ఇప్పుడు ఆ రైతులే సంక్షోభంలో పడ్డారన్నారు. ప్రధాని మోడీ, ట్రంప్ ఫ్రెండ్సయితే భారతీయ ఉత్పత్తులపై 50శాతం పన్నులు వేయటాన్ని ఎలా చూడాలని ప్రశ్నించారు. పాకిస్తాన్పై 19%, కొన్నిదేశాలపై 10, 15 శాతం దిగుమతి సుంకాలు మాత్రమే వేసి ఇండియాపై పెద్దమొత్తం పన్ను వేశారని వివరించారు. ప్రపంచశాంతి నోబెల్ బహుమతి ఇవ్వాలని ట్రంప్ తనకు తానుగా ప్రకటించుకోవటం హాస్యాస్పదం అన్నారు. భారతీయ వ్యవసాయరంగాన్ని ఖతం చేయటమే ట్రంప్ లక్ష్యమన్నారు. అమెరికా ఆగడాలను అడ్డుకోకపోతే దేశం సర్వనాశనం అవుతుందని హెచ్చరించారు.

బీవీకే ట్రస్ట్ జనరల్ మేనేజర్ వై. శ్రీనివాసరావు ఆహ్వానితులకు స్వాగతం పలికారు. వైస్ చైర్మన్ పోతినేని సుదర్శన్, ప్రధాన కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు, బీవీకే మాజీ జీఎంలు సీహెచ్ రాజారావు, కె.శ్రీనివాస్, సత్యసాయి సేవ సమితి బాధ్యులు డి.సుధాకర్, ట్రస్ట్ సభ్యులు వాసిరెడ్డి వీరభద్రం, తుమ్మల వెంకట్రావు, గోవిందరావు, ఎస్కే ఎండీ జాన్, ఎస్కే అఫ్జల్. ఎస్. నాగేశ్వరరావు, ఎం. సుబ్బారావు, పొన్నం వెంకటేశ్వరరావు, బుగ్గవీటి సరళ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఎకరానికి సాగునీరు అందేలా కృషి...

- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు
- 630 కోట్లతో 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ
- సంవత్సర కాలంలో జవహర్ ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలి
- సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు తరలిస్తాం
- బనకచెర్ల ప్రాజెక్టు అన్ని దశలలో అడ్డుకుంటాం
- 630 కోట్ల రూపాయలతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకానికి మంత్రులతో కలిసి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సిఎం



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/మధిర, ఆగస్టు -10:** ఖమ్మం జిల్లాలోని ప్రతి ఎకరానికి కృష్ణ, గోదావరి జలాలను వినియోగించుకుంటూ సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

ఆదివారం రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర, ఎర్రుపాలెం మండలాలకు సాగునీరు అందించేందుకు 630 కోట్లతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకం పనులకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకాటి శ్రీహరి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్ట రాగమయి లతో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ నాగార్జునసాగర్ 3వ జోన్ లో ఉన్న ఆయకట్టుకు రెండవ జోన్ నుంచి సాగు నీరు అందించాలని ఈ ప్రాంత ప్రజలు కొన్ని దశాబ్దాలుగా పాలకులకు అనేక సార్లు విజ్ఞప్తి చేశారని అన్నారు. మధిర ప్రాంతంలో కట్టలేరు, వైరా, మున్నేరు నదులు ప్రవహిస్తున్నా నీరు మనకు అందలేదని అన్నారు.

కట్టలేరు ప్రాజెక్టు ఆధునికరణ పూర్తి చేశామని అన్నారు. 2012 ప్రాంతంలో జవహర్ ఎత్తిపోతల పథకానికి మంజూరు ప్రతిపాదనలు సమర్పించామని, గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో ఈ ప్రాజెక్టు నిర్లక్ష్యానికి గురి చేశారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం దృష్టికి ఈ ప్రాజెక్టు తీసుకుని వచ్చి, సర్వే నిర్వహించి, నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.

మధిర ప్రాంతంలో అధికంగా వ్యవసాయంపై ప్రజలు ఆధారపడి ఉన్నారని, నీటిని సద్వినియోగం చేసుకుంటేనే ఇక్కడ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. చిరకాలం గుర్తుండే అద్భుతమైన ప్రాజెక్టుకు నేడు శంకుస్థాపన చేయడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.

పాలేరు నుంచి సత్తుపల్లి వరకు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ద్వారానే పంటలు పండుతున్నాయని అన్నారు. ప్రతి రోజూ 11 టీఎంసీల నీరు ఆంధ్రప్రదేశ్ తీసుకునేలా పనులు చేస్తుందని, ఈ దోపిడి ఇలాగే కొనసాగితే 20 రోజులలో శ్రీశైలం ఖాళీ అవుతుందని, నాగార్జునసాగర్ చివరి ఆయకట్టు సాగు నీరు అందేలా పోరాటాలు కొనసాగించాలని అన్నారు.

జలవనరుల శాఖ నుంచి కోర్టు వరకు అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ రాయలసీమ ప్రాజెక్టులు, బనకచర్ల ప్రాజెక్టు అడ్డుకోవాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆపాలని డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం 7 మండలాలను ఏపి కు కట్టబెట్టడం అన్యాయమని అన్నారు.

బనకచర్ల ప్రాజెక్టుకు ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునేది లేదని, తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసిన తర్వాత, వరద జిల్లాలో మన హక్కు తేలిన తర్వాతే కింది రాష్ట్రాలు ప్రాజెక్టుల గురించి ఆలోచించాలని ఆయన అన్నారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ, గత పది సంవత్సరాల పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను గత పాలకులు మోసం చేశారని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తున్నామని అన్నారు. వరి పండించిన రైతులకు గిట్టుబాటు ధరతో పాటు క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందించిందని గుర్తు చేశారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా మన రైతులు పండించిన సన్న రకం ధాన్యాన్ని బియ్యం గా మార్చి పేద ప్రజలకు రేషన్ కార్డుల ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. వైద్య , విద్యా, వ్యవసాయ రంగాలలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అన్నారు.

తక్కువ ఖర్చు 630 కోట్లతో 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేసే దిశగా జవహర్ ఎత్తిపోతల పథకం ప్రభుత్వం నిర్మిస్తుందని అన్నారు. పేదల సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు బలోపేతం చేయాలని ఆయన కోరారు.

నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఖమ్మం ప్రాంతంతో తనకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయని అన్నారు. మధిర ప్రాంతానికి గేమ్ చేంజర్ గా జవహర్ ఎత్తిపోతల పథకం ఉంటుందని అన్నారు. 630 కోట్లతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకం పనులను సంవత్సరం లోపు పూర్తి చేయాలని మంత్రి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

జవహర్ ఎత్తిపోతల పథకం ద్వారా 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని, వైరా నదిలో 120 రోజులలో 4 టీఎంసీలు ఎత్తిపోసెలా ఈ ప్రాజెక్టు రూప కల్పన చేశామని, ఈ ప్రాజెక్టు నిర్మాణానికి 190 ఎకరాల భూ సేకరణ చేయాల్సి ఉంటుందని దీనికోసం ప్రత్యేకంగా 45 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. మధిర మండలంలో 13 వేల ఎకరాల, ఎర్రుపాలెం మండలంలో 19 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని అన్నారు.

గత పాలకులు చేసిన అస్తవ్యస్త పాలన కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చితికి పోయిందని, అటువంటి సమయంలో ఆర్థిక శాఖ, విద్యుత్ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న డిప్యూటీ సీఎం అద్భుతంగా పనిచేస్తున్నారని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ పేదల సంక్షేమాన్ని కొనసాగిస్తున్నారని, అదే సమయంలో పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.

సీతారామ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు పుష్కలంగా గోదావరి నది జలాలు తీసుకొని వస్తామని మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టుకు తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకంగా పనిచేస్తుందని, గోదావరి నది బోర్డు నుంచి సిడబ్ల్యుసి వరకు ప్రతి దశలో ఆ ప్రాజెక్టును అడ్డుకుంటామని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో గత పాలకులు చేసిన అవినీతి కారణంగానే ఆ ప్రాజెక్టు కూలిపోయిందని జస్టిస్ కమిషన్ రిపోర్ట్ అందించిందని అన్నారు.

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, దిండి, సీతారామ, పాలమూరు, దేవాదుల ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. ప్రతి అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామన్నారు. భూ భారతితో పేద రైతులకు న్యాయం చేశామన్నారు. రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. రూ. 1200 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. వంగవీడుకు డబల్ రోడ్ వేస్తామన్నారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, జోన్ 3 లో ఉన్న బ్రాంచీ కేనాల్ మీద మధిర, ఎర్రుపాలెంలో 33 వేల ఎకరాల ఆయకట్టు ఉన్నా నీరు సరిగ్గా అందక రైతులు అనేక ఇబ్బందులకు గురి అయ్యారని తెలిపారు. 630 కోట్ల 30 లక్షల రూపాయలను ఖర్చు చేసి జవహర్ ఎత్తిపోతల పథకం నిర్మించడం ద్వారా ఆంధ్ర తో సంబంధం లేకుండా జోన్ 3 ఆయకట్టు జోన్ 2 పరిధిలోకి తీసుకురావడం జరుగుతుందని అన్నారు.

గోదావరి నీటిని పాలేరు తీసుకొని వచ్చి కృష్ణా నది పరివాహక ప్రాంతంలో ఉన్న 33 వేల ఎకరాల రెండు పంటలు పండుతూ సస్యశ్యామలంగా పండించడం కోసం ఈ స్కీం ఉపయోగపడుతుందని అన్నారు.

200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం, ఉగాది నుండి రేషన్ కార్డు ద్వారా నాణ్యమైన సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డులు జారీ, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు.

మొదటి విడత కింద 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, అర్హులైన ప్రతి పేదవాడికి తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు అందుతుందని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా డబ్బులు పడుతున్నాయని అన్నారు.

ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, ఇర్రిగేషన్ సీఈ రమేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడా సౌకర్యాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి....



- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు
- విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి
- మధిర ఇండోర్ స్టేడియంను సందర్శించి క్రీడాకారులతో ముచ్చటించిన డిప్యూటీ సీఎం, మంత్రులు

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఆగస్టు-10**

ప్రభుత్వం క్రీడల అభివృద్ధి కి కల్పిస్తున్న సౌకర్యాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని, ఉన్నతంగా ఎదగాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం మధిర నియోజక వర్గం పర్యటనలో భాగంగా రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకాటి శ్రీహరి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లతో కలిసి మధిర ఇండోర్ స్టేడియం సందర్శించారు. స్టేడియంలో క్రీడాకారులతో ముచ్చటించారు. రోజు క్రీడ సాధన కు వస్తున్నారా ఏమైనా అవసరాలు ఉన్నాయా అంటూ స్టేడియం స్థితిగతుల పై ఆరా తీసారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రీడల్లో రాణించి ఉన్నత స్థానాలను అధిరోహించాలి ఆత్మవిశ్వాసం, ధైర్యం వంటి లక్షణాలు విద్యార్థులలో అలవాడతాయని అన్నారు. ఉత్తమ ప్రతిభ, ప్రభుత్వం ద్వారా క్రీడల్లో రాణించే క్రీడాకారులకు తప్పక ప్రోత్సహం అందించడం జరుగుతుందని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఆనందాన్ని ఇస్తాయని తెలిపారు. క్రీడల వలన గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి కి వెళ్ళవచ్చని సూచించారు. క్రీడలలో ఎంపిక అవడం వలన విద్య, ఉద్యోగ ఉపాధి లో మరింత మెరుగైన అవకాశాలు లభిస్తాయని వివరించారు. యువతకు క్రీడల పట్ల ప్రోత్సాహం ఇచ్చే దిశగా, రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోనే యువతకు అందుబాటులో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేస్తుందని, ఎంతో మంది మట్టిలోని మాణిక్యాలను బయటకు తేవచ్చని ప్రభుత్వం భావిస్తున్నదని అన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించడానికి భవిష్యత్తు అవసరాలను దష్టిలో ఉంచుకొని స్టేడియంలో మరిన్ని మెరుగైన సౌకర్యాలు కలిపించాలని సంబంధిత అధికారులను ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. స్టేడియంలో ఫర్నీచర్, విద్యుత్ పరికరాలు, శానిటేషన్ విభాగం, క్రీడలను నిర్వహించేందుకు లైటింగ్‌లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సరిచూసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అపాయింట్మెంట్ ఇవ్వని డీజీపీ.. వైసీపీ తీవ్ర అసంతృప్తి

పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై వైసీపీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. ఈ రెండు చోట్ల అధికార పార్టీ అరాచకాలు పేట్రేగిపోతున్నాయని, తమ పార్టీ నేతలు, కార్యకర్తలపై యథేచ్ఛగా దాడులు జరుగుతున్నా పోలీసులు కనీసం పట్టించుకోవడం లేదని వైసీపీ విమర్శిస్తోంది. ఈ విషయంలో జోక్యం చేసుకుని పోలీసులకు సరైన దిశానిర్దేశం చేయాలని కోరేందుకు డీజీపీని కలవాలని రెండు రోజులుగా ప్రయత్నిస్తున్నా, తమను కలిసేందుకు డీజీపీ కనీసం ఇష్టపడటం లేదని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఆదివారం సాయంత్రంతో ప్రచార గడువు ముగుస్తున్నందున, వచ్చే రెండు రోజులు సరైన భద్రత కల్పించాలని కోరేందుకు ఈ రోజు కూడా వైసీపీ ప్రయత్నించిందని చెబుతున్నారు. అయితే డీజీపీ అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడంతో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ తమ పార్టీ ఆవేదన, ఆందోళనను వెలిబుచ్చారు.

**అసలు పోటీ పోలీసులతోనే..**

పోలీసుల వ్యవహారశైలి కారణంగా పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో తమకు పోలీసులకు మధ్యే పోటీ జరుగుతుందన్న వాతావరణం నెలకొందని వైసీపీ నేత లేళ్ల అప్పిరెడ్డి వ్యాఖ్యానించారు. పోలీసుల తీరు ప్రజాస్వామ్యానికే తలవంపులు తెచ్చేలా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికార తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న పోలీసులు తీరు చూస్తుంటే ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అనే సందేహం కలుగుతోందని వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికల్లో వైయస్ఆర్సీపీ ఒకవైపు, కూటమి పార్టీలు మరోవైపు పోటీ చేస్తున్నాయని, అయితే అసలైన పోటీ పోలీసులతోనే అని అర్థమవుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "పోలీసులే ఎన్నికల ప్రచారాన్ని అడ్డుకుంటారు, దాడులకు గురైన మా పార్టీ శ్రేణులపై తప్పుడు కేసులు బనాయిస్తారు, బైండోవర్ పేరుతో ప్రతిరోజూ స్టేషన్లో గంటల తరబడి నిర్బంధిస్తారు, దాడులకు పాల్పడుతున్న టీడీపీ శ్రేణులకు పోలీసులే రక్షణ కల్పిస్తుంటారు" అంటూ లేళ్ల అప్పిరెడ్డి వ్యాఖ్యానించారు.



**వినతిపత్రం ఇచ్చే పరిస్థితి లేదు**

ఈ ఎన్నికల్లో కూటమి పార్టీ గెలిస్తే, అది పోలీసులు గెలిచినట్లుగా భావించాలన్నారు. "దేశంలో ఎక్కడా ఇటువంటి పరిస్థితి గురించి వినలేదు. డీజీపీ ఉన్నది చట్టాన్ని కాపాడటానికి, ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి. పోలీస్ విభాగం అధికార పార్టీ రాజకీయ ప్రయోజనాల కోసం కార్యకర్తల్లా పనిచేస్తుంటే ఆయన ఎందుకు స్పందించడం లేదు? ప్రతిపక్షంగా జరుగుతున్న పరిణామాలను ఆయన దృష్టికి తీసుకువెళ్ళేందుకు నాలుగు రోజులుగా ప్రయత్నిస్తుంటే కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వకపోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి. చట్టసభల్లో ప్రజాప్రతినిధులుగా ఉన్న మాకు కూడా డీజీపీ నుంచి సమయం ఇవ్వకుండా చేస్తున్నది ఎవరు? ఎవరి ఒత్తిడితో డీజీపీ ప్రతిపక్ష పార్టీకి చెందిన ప్రతినిధి బృందం నుంచి కనీసం స్వేచ్ఛగా వినతిపత్రంను కూడా తీసుకోలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారు?" అంటూ ప్రశ్నించారు.

**పోలింగ్ కేంద్రాలను మార్చేశారు**

మరోవైపు ఉప ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాలను కిలోమీటర్ల దూరంలోని వేరే గ్రామాలకు మార్చేశారు. ఓటర్లు ఏ ధైర్యంతో పోలింగ్ కేంద్రాలకు వెళ్ళి తమ ఓటు హక్కును వినియోగించుకుంటారు? పోలీసులతో ఏకపక్షంగా ఓట్లు వేయించుకునే కుట్ర జరుగుతోంది. రాజ్యాంగం ప్రజలకు స్వేచ్ఛగా ఓటు వేసుకునే హక్కును టీడీపీ గూండాలు కాలరాస్తుంటే, పోలీసులు వారికి అండగా నిలబడటం దారుణం. ఇప్పటికైనా డీజీపీ కళ్ళు తెరవాలని లేళ్ల అప్పిరెడ్డి కోరారు.

# జగన్ బెంగళూరుకే పరిమితం.. పులివెందుల భారం మొత్తం అవినాశ్ రెడ్డిదే..




మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సొంత నియోజకవర్గం పులివెందులలో 12వ తేదీన జడ్పీటీసీ ఉప ఎన్నిక జరగనుంది. ఆదివారం సాయంత్రంతో ప్రచారం ముగియనుంది. సొంత ఇలాకాలో చావోరేవో తేల్చుకోవాల్సిన పరిస్థితిలో మాజీ సీఎం జగన్ పులివెందులలో ఇంతవరకు అడుగు పెట్టలేదు. ఈ రోజు కూడా ఆయన పర్యటన లేకపోవడంతో పులివెందుల గెలుపు బాధ్యత మొత్తం కడప ఎంపీ అవినాశ్ రెడ్డిపై పడింది. పులివెందులలో ఎన్నిక జరుగుతున్నా, హోరాహోరీ పోరు నెలకొన్నా స్థానిక ఎమ్మెల్యే అయిన జగన్.. బెంగళూరులోని యలహంక ప్యాలెస్ కే పరిమితమయ్యారు. దీంతో ఆయన తీరుపై విస్తృత చర్చ జరుగుతోంది. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక వ్యక్తిగతంగా జగన్ కి, ఆయన పార్టీ వైసీపీకి చాలా ముఖ్యం. అయినా జగన్ పర్యటించకపోవడంపై రాజకీయంగా చర్చ జరుగుతోంది. వ్యూహాత్మకంగానే జగన్ పులివెందులలో పర్యటించలేదని విశ్లేషిస్తున్నారు. పులివెందుల గెలుపు అనివార్యమైనా తాను ప్రచారం చేస్తే మరింత ప్రాధాన్యం ఏర్పడుతుందని, అప్పుడు ఫలితం తప్పక అనుకూలంగా ఉండాల్సిన అవసరం ఉంటుందని అంటున్నారు. అదే సమయంలో ఫలితం బెడిసికొడితే రాజకీయంగా తీరని నష్టమని అంచనా వేస్తున్నారు. ఈ కారణంగానే వ్యూహాత్మకంగా జగన్ ప్రచారానికి దూరంగా ఉండిపోయినట్లు చెబుతున్నారు. సుమారు వారం రోజుల పాటు ఎన్నిక ప్రచారం జరిగింది. కానీ, జగన్ కానీ, ఆయన సతీమణి కానీ ఎన్నికల ప్రచారంలో కనిపించలేదు.

రాజకీయ ప్రత్యర్థి టీడీపీ ఎంతలా కవ్వించినా, జగన్ మాత్రం పెద్దగా పట్టించుకోలేదు. టీడీపీ కవ్వింపులతో ప్రచారానికి వచ్చి ఉప ఎన్నికకు రాష్ట్రవ్యాప్తంగా మరింత ప్రచారం కల్పించడం అనవసరమన్న భావనతోనే జగన్ బెంగళూరులో ఉండిపోయారని అంటున్నారు. ఇదే సమయంలో జిల్లా పార్టీ యంత్రాంగానికి దిశానిర్దేశిస్తున్నారని అంటున్నారు. ప్రచారానికి దూరంగా ఉండిపోవాలని జగన్ నిర్ణయించుకోవడంతో ఆయన రాకుండానే ప్రచార గడువు ముగిసింది. మరోవైపు రెండు రోజుల తర్వాత జరిగే పోలింగ్ రోజున అయినా జగన్ వస్తారా? రారా? అన్న సందేహం నెలకొంది. అయితే ఈ ఎన్నికలో ఓటు వేసే అవకాశం లేకపోవడంతో జగన్ వచ్చే అవకాశాలు కనిపించడం లేదంటున్నారు. పులివెందుల జడ్పీటీసీకి ఉప ఎన్నిక జరుగుతున్నా, మాజీ సీఎం జగన్ ఓటు పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ఉంది. దీంతో జడ్పీటీసీ ఎన్నికల్లో ఆయనకు ఓటు వేసే అవకాశం లేదు. దీంతో ఎన్నిక ముగిసిన తర్వాతే జగన్ పులివెందుల వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. దీంతో ఎంపీ అవినాశ్ రెడ్డి ఉప ఎన్నిక బాధ్యతను తన భుజస్కందాలపై మోస్తున్నారు. జిల్లాలో ఇతర సీనియర్ నేతలతో ఆయన ఒక్కరే పార్టీ తరఫున ప్రచారం చేశారు. స్థానిక వైసీపీ నేత, ఎమ్మెల్సీ సతీశ్ రెడ్డి కూడా వైసీపీ తరుపున పోరాడుతున్నారు.

# జీతం పడ్డ 5 నిమిషాలకే ఉద్యోగి రాజీనామా.. HR ఏమన్నారంటే?

ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా కొన్ని విషయాలపై విపరీతంగా చర్చ జరుగుతోంది. కొన్ని కొన్ని సిల్లీ విషయాలైనా అవి జనాలకు ఎంతో ఉపయోగపడేవిగా ఉంటున్నాయి. అంతేకాదు అవి చర్చకు కూడా దారి తీస్తున్నాయి. అయితే తాజాగా ఒక ఉద్యోగి శాలరీ పడిన ఐదు నిమిషాలకే రిజైన్ చేయడం ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. దీనిపై నెటిజన్స్ రకరకాలుగా స్పందిస్తున్నారు..అసలు ఏం జరిగింది అనే వివరాలు చూద్దాం..




ఒక కంపెనీలో పని చేస్తున్నటువంటి ఉద్యోగి అకస్మాత్తుగా ఉద్యోగానికి స్వస్తి పలికాడు. ఎలాగంటే ఆయనకు శాలరీ పడిన ఐదు నిమిషాలకే తన హెచ్ఆర్ కు రిజైన్ లెటర్ పంపించాడు. అయితే ఆ ఉద్యోగికి 10 గంటలకు శాలరీ అకౌంట్ లో క్రెడిట్ అయింది.. ఆ తర్వాత ఐదు నిమిషాలకు ఆయన రిజైన్ లెటర్ తన బాస్ కు పంపినట్లు తెలుస్తోంది. దీనిపై స్పందించినటువంటి హెచ్ఆర్ ప్రియవర్షిణి ఈ విషయాన్ని లింక్డ్ ఇన్ వేదికగా పోస్ట్ చేసింది. దీంతో ఇది సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చకి దారి తీసింది. మా కంపెనీలో పని చేస్తున్న ఉద్యోగి 10 గంటలకు జీతం పడితే, 10:05 నిమిషాలకు రిజైన్ చేసినట్టు మెయిల్ పంపించాడని ఆమె తెలియజేసింది. ఇది నైతికమేనా..?అసలు దీన్ని ఎవరైనా సమర్థిస్తారా ? అంటూ పోస్టులో ప్రశ్నించింది.

ఆయనకు ఉద్యోగం చేసే ఉద్దేశం లేకపోతే జాయిన్ అయ్యే ముందే చెప్పొచ్చు కదా.. ట్రైనింగ్ పీరియడ్ అయిపోయిన తర్వాత శాలరీ పడిన వెంటనే ఇలా చేయడం సమంజసం కాదు అంటూ తెలియ జేసింది. ట్రైనింగ్ సమయంలో చాలా సైలెంట్ గా ఉన్నారు. మరి ఆ టైంలోనే తనకున్న ఇబ్బంది గురించి చెబితే బాగుండేది కదా అంటూ కూడా ఆమె చెప్పుకొచ్చింది. అకస్మాత్తుగా రాజీనామా చేయడం ఆయనకు పరిపక్వత లోపించినట్టా.. ? లేదా బాధ్యతాయుతంగా లేనట్టా? అంటూ ప్రశ్నించింది. ఆ ఉద్యోగి ఇలా చేయడం కంపెనీ యాజమాన్యాలతో పాటు తన తోటి ఉద్యోగులకు కూడా తప్పుడు సంకేతాలు ఇస్తుందని ప్రియవర్షిణి పేర్కొంది. ప్రస్తుతం ఈ పోస్టు లింక్డ్ ఇన్ లో పోస్ట్ చేయడంతో వేలాదిమంది లైక్ కొడుతూ కామెంట్లు పెడుతున్నారు.. కొందరు నెటిజన్స్ ఆ ఉద్యోగి నిర్ణయాన్ని సమర్థిస్తుండగా.. మరి కొంత మంది %ఎ=% ని ప్రశ్నిస్తున్నారు. ఇంకొందరు మీరు ఏవేవో కారణాలు చెప్పి ఉద్యోగులను సడన్ గా పీకేస్తారు. అలాంటప్పుడు ఆ ఉద్యోగి బ్రతుకు ఏం కావాలి.. ? అలాంటి సమయంలో మీరు ఈ విధంగా పోస్టులు చేస్తారా? అంటూ కామెంట్స్ పెట్టాడు..

మరో వ్యక్తి దరిద్రాన్ని పోగొట్టుకున్నాడు.. స్వేచ్ఛా జీవిగా జీవించు.. ఉద్యోగంలోకి ఎంటరై జీవితాన్ని మరొకరి చేతిలో పెట్టడం వేస్ట్ అంటూ మాట్లాడారు.. ఇంకొకరు మీరు హెచ్ఆర్ అయి ఉండి ఇలాంటి విషయాలను సోషల్ మీడియాలో పెట్టడం సమంజసం కాదు..మీరు ఎంత పరిపక్వతతో ఉన్నారో ఈ పోస్ట్ తెలియజేస్తుంది అంటూ వార్నింగ్ ఇచ్చాడు. మరొకరు స్పందిస్తూ.. ఆ వ్యక్తి తన భవిష్యత్తు అంధకారం కాబోతుందని ముందుగానే గ్రహించి ఈ నిర్ణయం తీసుకున్నాడేమో అంటూ మాట్లాడాడు.. ఇంకో నెటిజన్ ఆకాశం ఎక్కడ కూడా స్పష్టంగా కనిపించదు మేఘాల గర్జనలన్నీ కూడా వినిపించేనా.. అందుకే అతని నిర్ణయం ఆ విధంగా ఉంది అంటూ చెప్పుకొచ్చాడు..

ఇంకొందరేమో అతనికి ఆ లొకేషన్ నచ్చకపోవచ్చు, అక్కడ చేస్తున్న తోటి ఉద్యోగులతో సరిగ్గా కలవకపోవచ్చు..అందుకే ఆయన రాజీనామా చేసి ఉండవచ్చని కామెంట్లు పెడుతున్నారు. ఇలా ఉద్యోగి శాలరీ పడ్డ ఐదు నిమిషాలకు రాజీనామా చేయడంతో ఆయనపై రకరకాలుగా స్పందిస్తూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఇది ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

# మరో వివాదంలో ఉదయపూర్ ఫైల్స్.. నిర్మాతకు హత్యా బెదిరింపులు!




'ఉదయపూర్ ఫైల్స్'.. ఈ సినిమా ప్రకటించినప్పటి నుంచి ఏదో ఒక వివాదంలో ఇరుక్కుంటున్న విషయం తెలిసిందే. మొన్నటి వరకు హైకోర్టు, సుప్రీం కోర్ట్ అంటూ తిరిగిన నిర్మాతకి ఇప్పుడు హత్యా బెదిరింపులు రావడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఈ మేరకు తాజాగా ఆయన తన అధికారిక సోషల్ మీడియా ఖాతా ద్వారా పోస్ట్ పెట్టారు." ఒక గుర్తు తెలియని వ్యక్తి.. ఉదయపూర్ ఫైల్స్ మూవీ విడుదల ఆపాలి అని, లేని పక్షంలో తనను హత్య చేస్తాను అంటూ " ఒక వ్యక్తి నుంచి బెదిరింపులు వచ్చాయి అని.. నిర్మాత అమిత్ జానీ తెలిపారు. ఈ మేరకు తనకు బెదిరింపు కాల్ వచ్చిన నంబర్ ను కూడా షేర్ చేస్తూ.. ప్రధానమంత్రి కార్యాలయం, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఉత్తర ప్రదేశ్ పోలీస్ శాఖల సోషల్ మీడియా ఖాతాలను ట్యాగ్ చేశారు. అతనిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇక ఈ వివాదాస్పద సినిమా విడుదలకు ముందు.. అమిత్ జానీకి కేంద్ర హోంశాఖ వై కేటగిరి భద్రతను కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఉదయపూర్ ఫైల్స్ వివాదం విషయానికి వస్తే.. రాజస్థాన్ రాష్ట్రంలో జరిగిన టైలర్ కన్హయ్య లాల్ హత్యకి సంబంధించింది. 2022 జూన్ 28వ తేదీన ఇద్దరు దుండగులు కన్హయ్య లాల్ దుకాణంలోకి కస్టమర్లుగా నటిస్తూ ప్రవేశించారు. వారిలో ఒకరికి కన్హయ్య లాల్ కొలతలు తీసుకుంటూ ఉండగా.. మరొకరు అతనిని కత్తితో దాడి చేసి తల నరికేశారు. అంతేకాదు ఈ వీడియో మొత్తాన్ని కెమెరాలో బంధించి, ఆన్లైన్లో విడుదల చేశారు. ఇది దేశవ్యాప్తంగా ఎంత సంచలనం సృష్టించిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు ఈ కథ ఆధారంగా ఉదయపూర్ ఫైల్స్ అనే సినిమా రూపొందించారు. నిజానికి 2025 జూలై 11న ఈ సినిమా విడుదల కావాల్సి ఉండగా.. సెన్సార్ ఏకంగా 150 సీన్స్ ను ఈ సినిమా నుండి తొలగించింది. దీనికి తోడు అటు ముస్లిం సంఘాలు కూడా వ్యతిరేకత వ్యక్తం చేశారు.. ముఖ్యంగా ఈ సినిమా విడుదల అయితే.. శాంతి భద్రతల సమస్య తలెత్తుతుందని, ఈ సినిమా ద్వారా ద్వేషాన్ని వ్యాప్తి చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు ఉందని , వెంటనే ఈ సినిమా విడుదలను ఆపాలి అని ముస్లిం సంఘాలు డిమాండ్ చేశాయి. దీనికి తోడు సమాజ్ వాదీ పార్టీకి చెందిన మహారాష్ట్ర ఎమ్మెల్యే అబు అజ్మీ కూడా ఉదయపూర్ ఫైల్స్ పై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సినిమాను విడుదల చేయకుండా పూర్తిగా నిషేధించాలి అని, శాంతి భద్రతలకు సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాదు అన్ని ప్లాట్ఫామ్ లలో నిషేధించాలని కూడా డిమాండ్ చేయడం జరిగింది. ఇక ఈ సినిమా ట్రైలర్ ని సోషల్ మీడియా నుంచి తొలగించాలని కూడా ఆయన కోరారు. అంతేకాదు మతసామరస్యం దెబ్బతినే అవకాశం ఉందని, ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. ఇకపోతే ఈ సినిమా ఏ మతానికో.. విశ్వాసానికో సంబంధించింది కాదని.. భావజాలం, సత్యం గురించి మాత్రమే అని మూవీ మేకర్స్ చెప్పుకొచ్చారు. అంతేకాదు ఈ చిత్రం నిర్మాత అమిత్ జానీ కూడా కోర్టులో కేసు వేసిన విషయం తెలిసిందే.

# బంగారుబాతు కాదు బంగారు బ్యాక్టీరియా.. దొరికిందో కోటీశ్వరుడే!



ఇప్పటివరకు బంగారు బాతు గురించి అందరికీ తెలుసు. ఈ కథ వినడమే కాదు పుస్తకాలలో చదివాము కూడా.. అయితే ఇప్పుడు బంగారుబాతు కాదు బంగారు బ్యాక్టీరియా అంటూ ఒక వార్త తెరపైకి వచ్చింది. ఇది విన్నాక ఈ బంగారు బ్యాక్టీరియా ఏంటి ? అని ఆశ్చర్యపోతున్నారా? నిజమేనండి.. ఇప్పుడు చెప్పే బ్యాక్టీరియా గురించి వింటే నిజంగా ఇలాంటి బ్యాక్టీరియా మనకెందుకు దొరకదు అంటూ తెగ ఆలోచించడం మొదలు పెడతారు.. అంతేకాదు ఆ బాక్టీరియా ఏంటి? అది ఎలా బంగారం పుట్టిస్తుంది? ఎందుకు దానిని బంగారు బాక్టీరియా అంటున్నారు? అనే విషయాలు కూడా తెలుసుకోకమానరు. మరి బంగారు బాతే కాదు ఈ బంగారు బ్యాక్టీరియా జీవితాలు మార్చడంలో ప్రథమ స్థానంలో నిలవబోతోంది అంటూ శాస్త్రవేత్తలు కూడా చెబుతున్నారు. మరి ఏంటీ బంగారు బ్యాక్టీరియా హిస్టరీ ఇప్పుడు చూద్దాం.. ఒకవైపు బంగారం ధరలు ఆకాశాన్ని అంటుతుంటే.. మరొకవైపు చెత్తను తిని 24 క్యారెట్ల ప్యూర్ బంగారాన్ని విసర్జించే అరుదైన బ్యాక్టీరియాను శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఈ బ్యాక్టీరియా పేరు 'కుప్రియోవిడస్ మెటాలీడ్యూరన్స్'. బంగారాన్ని విసర్జిస్తున్న నేపథ్యంలో అటు శాస్త్రవేత్తలు ఈ బ్యాక్టీరియాకి ముద్దుగా 'గోల్డ్ పూపింగ్ బ్యాక్టీరియా' అని పేరు పెట్టారు. చెత్తలో లభించే రాగి, ఇతర లోహాలు కలిసిన బంగారం , నికెల్ వంటి వాటిని తిన్నప్పుడు తన జీర్ణ వ్యవస్థలో విడుదలైన ప్రత్యేక ఎంజైముల సహాయంతో వాటిని ఈ బాక్టీరియా 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారంలా మార్చి విసర్జిస్తోంది అని వైద్యులు కనుగొన్నారు. ఇక ఈ విషయం తెలిసి అటు ప్రజలు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నా.. మళ్లీ ఆశ్చర్యకర విషయాలు బయటపెట్టారు శాస్త్రవేత్తలు.విషయంలోకి వెళ్తే.. ఈ బ్యాక్టీరియా కంటికి కనిపించదు. మరి అలాంటి కంటికి కనిపించని ఈ బ్యాక్టీరియా తాలూకు విసర్జితాలు మన కళ్ళకు ఎలా కనిపిస్తాయి? ఇవి కేవలం నానో పార్టికల్స్ పరిమాణంలో ఉంటాయి . ఇక భూతద్దంలో పెట్టి చూస్తే గానీ వీటి జాడ మనం కనుగొనలేము. ముఖ్యంగా ఇది బంగారు గనులు ఉండే చోట, లోహాలతో కలుషితమైన నేలను శుభ్రం చేయడానికి బయోమైనింగ్ పేరుతో ఈ బ్యాక్టీరియాను ఉపయోగించి భూమి కాలుష్యాన్ని తగ్గించాలని అటు శాస్త్రవేత్తలు కూడా భావిస్తున్నారట. మరి కళ్ళకే కనిపించని ఈ బంగారు బ్యాక్టీరియాలను మునుముందు ఎలా అభివృద్ధి చేస్తారో చూడాలి అని అటు ప్రతి ఒక్కరు ఆత్రుతగా ఎదురు చేస్తున్నారు.ఇక బంగారం ధరల విషయానికి వస్తే.. 2013 అంటే దాదాపు 12 ఏళ్ల క్రితం 10 గ్రాముల బంగారం ధర సుమారుగా 20 నుండి 30 వేల రూపాయలు ఉండేది. కానీ ఇప్పుడు రూపాయి విలువ తగ్గిపోవడం, అటు వివిధ దేశాల మధ్య పోరు.. బంగారు ధరలకు రెక్కలు వస్తున్నాయి. ప్రస్తుతం అదే 10 గ్రాముల బంగారం విలువ లక్షకు పైమాటే..ఇప్పుడు పెళ్లిళ్ల సీజన్ ఇలాంటి సమయంలో బంగారం కొనుగోలు చేయాలి అంటే సామాన్యులకు అత్యంత భారంగా మారిన విషయము అని చెప్పవచ్చు. ఇలాంటి సమయంలో ఇప్పుడు గోల్డ్ మైనింగ్ అని, గోల్డ్ బ్యాక్టీరియా అని వెలువడుతున్న వార్తలు అటు ప్రజలలో ఆశలు పెంచుతున్నాయి కానీ ఇవి బంగారం ధరలను ఏమాత్రం తగ్గించగలవు అనే అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

## రేవంత్ రెడ్డి తేల్చేశారా? ఇక కేసీఆర్ బిందాస్ గా ఉండొచ్చా?

ఎన్నికలలో సెంటిమెంట్ కు అవకాశం ఇవ్వకూడదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నట్లుంది. అందుకే కేసీఆర్ లాంటి వ్యక్తిని అరెస్ట్ చేయడం అనవసరమని ఆయన భావిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలు నిజమేనని, అందుకు కేసీఆర్ కారణమని జస్టిస్ పినాకీచంద్రఘోష్ కమిటీ ఇచ్చిన నివేదికపై త్వరలో అసెంబ్లీలో చర్చ జరగనుంది. అయితే చర్చ తర్వాత క్రిమినల్ చర్యలకు దిగుతారని అందరూ భావిస్తున్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం అందుకు సిద్ధంగా లేరని కనపడుతుంది. కేసీఆర్ పై తమ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగుతుందని ప్రజల్లోకి బలంగా వెళ్లడం వల్ల పార్టీకి భవిష్యత్ లో నష్టమని ఆయన భావిస్తున్నారు.

**సానుభూతి వస్తుందని...**

చట్టప్రకారమే చర్యలు తీసుకున్నప్పటికీ కేసీఆర్ కు ఉన్న క్రేజ్, వయసు వంటి వాటితో ఆయనను కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై అరెస్ట్ చేస్తే పుష్కలంగా సానుభూతి లభిస్తుందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ఢిల్లీ స్థాయిలో కూడా ఇదే విషయాన్ని రేవంత్ రెడ్డికి స్పష్టం చేసినట్లు సమాచారం. కేసీఆర్ ను అరెస్ట్ చేయడం వల్ల ప్రయోజనం కంటే నష్టమే ఎక్కువగా ఉంటుందని భావించి ఆ ఆలోచన విరమించుకున్నారని తెలిసింది. అందుకే తాజాగా ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇందుకు అద్దంపడుతున్నాయి. గత ఎన్నికల్లో ఓడిపోయి కేసీఆర్ ఇప్పటికే అరెస్ట్ అయ్యారని, ఆయన ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో శిక్ష అనుభవిస్తున్నారని చెప్పడం వెనక కేసీఆర్ అరెస్ట్ ఉండదని తేల్చేసినట్లయింది.

**మిగిలిన వారి కోసం...**

అయితే ఇదే సమయంలో కేసీఆర్ ను అరెస్ట్ చేయకపోయినా ఆయన కుమారుడు కేటీఆర్ ను ఫోన్ ట్యాపింగ్, లేదా ఫార్ములా ఈ రేసు కేసులో అరెస్ట్ చేసే అవకాశాలున్నాయంటున్నారు. అలాగే మాజీ మంత్రి హరీశ్ రావును కూడా అరెస్ట్ చేయవచ్చని అంటున్నారు. కేసీఆర్ కు కుడి భుజంగా ఉన్న నేతలపైనే రేవంత్ లక్ష్యంగా చేసుకున్నట్లు కనపడుతుంది. అంతే తప్ప కేసీఆర్ కాదని స్పష్టమయిందని రాజకీయ విశ్లేషకులు సయితం అంగీకరిస్తున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ లో కుటుంబ వివాదాలు ఊపందుకున్న సమయంలో తాను అరెస్ట్ చేసి వారిని కలపడంతో పాటు అవి మరుగున పడిపోయే ఛాన్స్ ఇవ్వకపోవడం మంచిదన్న అభిప్రాయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చినట్లు తెలిసింది. మరి చివరకు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది.

# ‘చక్కని గుండె’ కోసం అమెరికా హార్ట్ అసోసియేషన్ సూచిస్తున్న ఆహారం

### గుండె జబ్బుల విషయంలో ఆహారం కీలక పాత్ర

### కొన్ని రకాల ఆహారంతో రక్తపోటు, కొలెస్ట్రాల్ ముప్పు

### నాలుగు రకాల డైట్ నమూనాలను వెల్లడించిన యూఎస్ సంస్థ



తీసుకునే ఆహారం, జీవనశైలి గుండెపై ఎంతో ప్రభావం చూపిస్తాయి. నేడు గుండె జబ్బులు పెరిగిపోవడానికి ఆహారం విషయంలో సరైన నియమాలు పాటించకపోవడం ప్రధాన కారణం కాగా, సరైన నిద్ర లేకుండా, శారీరక వ్యాయామం లేని జీవన విధానం కూడా ప్రభావం చూపిస్తోంది. మరి ఈ క్రమంలో గుండెకు హాని చేయని ఆహారం ఏది? అన్న సందేహం ఎక్కువ మందికి వస్తుంటుంది. ఎందుకంటే ఆహారం విషయంలో ఒక్కొక్కరు ఒక్కో రకంగా చెబుతుండడంతో పెద్ద అయోమయం నెలకొంది. అందుకే అమెరికన్ హార్ట్ అసోసియేషన్ గుండె జబ్బుల రిస్క్ ను తగ్గించే పలు రకాల డైట్ వివరాలను విడుదల చేసింది.

**ఆహారం పాత్ర**

గుండె జబ్బుల విషయంలో ఆహారం పాత్ర కచ్చితంగా ఉంటుంది. మనం తీసుకునే ఆహారం రక్తపోటు నియంత్రణపై ప్రభావం చూపిస్తుంది. రక్తంలో కొలెస్ట్రాల్ ను పెంచుతుంది. ఈ రెండూ గుండె జబ్బులకు కారణమయ్యే పెద్ద సమస్యలు. కనుక రక్తపోటు, కొలెస్ట్రాల్ ను పెంచని ఆహారానికి ప్రాధాన్యం ఇవ్వాలి.

**డాష్ డైట్**

డాష్ అంటే.. డైటరీ అప్రోచెస్ టు స్టాప్ హైపర్ టెన్షన్. రక్తపోటును నియంత్రణలో ఉంచేందుకు రూపొందించిన ఆహార నమూనా ఇది. ఉప్పు తక్కువగా ఉన్న ఆహారం తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, తృణ ధాన్యాలను తీసుకోవాలి. పాల ఉత్పత్తులు తీసుకోవచ్చు కానీ తక్కువ ఫ్యాట్ ఉండేవి ఎంపిక చేసుకోవాలి. లీన్ ప్రొటీన్ తీసుకోవాలి.

**పెస్కాటేరియన్ డైట్**

ఇది శాకాహారం. పండ్లు, కూరగాయలు, నట్స్, సీడ్స్, తృణ ధాన్యాలు, డైరీ ఉత్పత్తులను ఈ ఆహారంలో భాగంగా తీసుకోవచ్చు. మీట్, చికెన్ కు దూరంగా ఉండాలి. కావాలంటే చేపలను తీసుకోవచ్చు.

**మెడిటెర్రానియన్ డైట్**

ఇది మంచి సమతులాహారం. ఆరోగ్యకరమైన ఆహారంగా దీనికి గుర్తింపు కూడా లభించింది. మొక్కల ఆధారిత ఆహారం ఇది. తృణ ధాన్యాలు, కూరగాయలు, పండ్లు, నట్స్, మూలికలు, దినుసులు, పప్పు ధాన్యాలను ఇందులో భాగంగా తీసుకోవాలి. యుగర్ట్, చీజ్, చికెన్, గుడ్లను పరిమితంగా తీసుకోవచ్చు.

**లాక్టో ఓవో వెజిటేరియన్ డైట్**

మొక్కల ఆధారిత ఆహారానికితోడు డైరీ ఉత్పత్తులు, గుడ్లను ఇందులో తీసుకోవచ్చు. గుడ్లు మినహా చికెన్, చేపలు, మీట్ ను కూడా తీసుకోకూడదు.


# డయాబెటిస్ ఉన్న వారు పుచ్చకాయ తినొచ్చా..?

### పుచ్చకాయలో గ్లైసిమిక్ ఇండెక్స్ కొంచెం ఎక్కువే

### అయినా 92 శాతం నీరు, మిగిలినది ఫైబర్

### విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ, కేలరీలు తక్కువ

### మోస్తరుగా తీసుకుంటే ఆరోగ్య ప్రయోజనాలు






వేసవిలో ఎక్కువ మంది ఇష్టంగా తినే పండ్లలో పుచ్చకాయ కూడా (వాటర్ మెలాన్) ఒకటి. రుచితో పాటు అధిక శాతం నీరు ఉండే పుచ్చకాయ పోషకాల నిలయం. పుచ్చకాయలో సహజ చక్కెర పరిమాణం అధికంగా ఉంటుంది. దీంతో దీన్ని డయాబెటిస్ సమస్యతో బాధపడుతున్న వారు తినొచ్చా? అన్న సందేహం వస్తుంటుంది. దీనికి నిపుణులు పరిమితంగా తినొచ్చని సూచిస్తున్నారు. వాటర్ మెలాన్ లో కేలరీలు తక్కువగా ఉంటాయి. విటమిన్ ఏ, సీ, ఫైబర్ ఉండడం అనుకూలం. లైకోపీన్ అనే యాంటీ ఆక్సిడెంట్ కూడా లభిస్తుంది. ఇది కేన్సర్, గుండె జబ్బుల నుంచి రక్షణనిచ్చే యాంటీ ఆక్సిడెంట్. పుచ్చకాయలో 92 శాతం నీరే ఉంటుంది. మిగిలినది ఫైబర్. కనుక పండ్లలో ఇదొక మంచి ఎంపిక అవుతుంది. అధిక నీటి పరిమాణం వల్ల వేసవిలో శరీరంలో తగినంత నీటి పరిమాణం ఉండేందుకు ఈ పండు అనుకూలిస్తుంది. ఇందులో ఫొలేట్, పొటాషియం, ఫైటో కెమికల్స్, మినరల్స్ కూడా ఉంటాయి.

వాటర్ మెలాన్ గ్లైసిమిక్ ఇండెక్స్ 72. ప్రతీ పదార్థానికీ గ్లైసిమిక్ ఇండెక్స్ ఉంటుంది. అంటే తిన్న తర్వాత ఎంత వేగంగా గ్లూకోజ్ గా మారిపోతుందన్నది ఈ ఇండెక్స్ చెబుతుంది. జీఐ 72 అంటే మోస్తరు నుంచి అధికం అని అర్థం. మధుమేహులు జీఐ తక్కువగా ఉన్నవి తీసుకుంటే మంచిది. మరి పుచ్చకాయలో జీఐ కొంచెం ఎక్కువగా ఉన్నందున తీసుకోవచ్చా? అన్న సందేహం తప్పకుండా వస్తుంది. కాకపోతే పుచ్చకాయలో 92 శాతం నీరు, మిగిలినది ఫైబర్ అవ్వడం వల్ల, తిన్న వెంటనే అది గ్లూకోజ్ గా మారిపోదు. ఫైబర్ ఉండడం వల్ల నిదానంగానే రక్తంలోకి విడుదల అవుతుంది. అందుకని పరిమితంగా తీసుకోవడం మధుమేహులకూ మంచిదే.

# తమన్నా పెళ్లి.. అతడు ఎవరో తెలుసా?



ఒక రోజు క్రికెటర్ తో .. మరో రోజు సహనటుడితో.. ఇంకోరోజు డాక్టర్– బిజినెస్‌మేన్‌తో... ఇకపైనా ఎవరితో ముడిపెడతారో తెలీదు! మొత్తానికి తమన్నా ఎవరో ఒకరిని పెళ్లాడేయబోతోందనే పుకార్లు ఇప్పటికీ ఆగడం లేదు. తమన్నా భాటియా– విజయ్ వర్మ ప్రేమాయణం, జంట షికార్ల గురించి చాలా కాలం పాటు ప్రచారం సాగింది. కానీ ఈ జంట బ్రేకప్ అవ్వడం అభిమానులకు షాకిచ్చింది. ఇది ఊహించనిది. కానీ కాలంతో పాటే గతించిపోయే శాశ్వత నిజం.

**నిప్పు లేదు పొగ లేదు అయినా..**

అయితే తమన్నాను ఇప్పటికీ మీడియాలు వదిలి పెట్టడం లేదు. మిల్కీ వైట్ బ్యూటీకి ఇంట్లోవాళ్లు పెళ్లి సంబంధాలు వెతుకుతున్నారంటూ నెటిజనుల్లో నిరంతరం ప్రచారం సాగుతూనే ఉంది. కథానాయికల విషయంలో ఇలాంటి ప్రచారం సహజమే అనుకున్నా, నిప్పు లేదా పొగ ఈ రెండిటిలో ఏ ఒక్కటీ లేకపోయినా ఇలాంటివి ఎలా పుట్టిస్తున్నారో ఎవరికీ అర్థం కాని గందరగోళాన్ని సృష్టిస్తోంది.

**పాకిస్తానీ క్రికెటర్ ని కలిసాను:**

ఒకానొక సందర్భంలో తమన్నా మాట్లాడుతూ.. తనపై సాగుతున్న తప్పుడు ప్రచారాన్ని తట్టుకోలేకపోయానని అన్నారు. ఒకసారి పాకిస్తాన్ క్రికెటర్ అబ్దుల్ రజాక్ తో ముడిపెట్టారని కూడా ఆవేదన చెందారు. అబ్దుల్ రజాక్ నేను ఓ ఆభరణాల దుకాణం ఓపెనింగులో కలిసాం. ఆ షాప్ పేరేమిటో తెలీదు కానీ, అతడిని నేను కలిసాను అని నెటిజనులు రాసారు. రజాక్ ని పెళ్లాడుతున్నానని కూడా ప్రచారం చేసారు.

**నా భర్త నేను షాపింగ్‌లో..**

ఓ పాడ్ కాస్ట్ లో ఈ విచిత్రమైన ప్రచారం గురించి ప్రస్థావిస్తూ తమన్నా కొంత ఇబ్బందికరంగా ఫీలైంది. సహ నటుడు, డాక్టర్ లేదా క్రికెటర్ తో నన్ను ఎవరో ఒకరితో ముడి వేస్తారు. నేను నా భర్త షాపింగ్ లో ఉన్నామనే భావన తెచ్చేస్తారు. ప్రేమలో ఉండటం అనే ఆలోచన నాకు చాలా ఇష్టమే అయినా కానీ, నా వ్యక్తిగత జీవితం విషయానికి వస్తే నేను నిరాధారమైన వార్తలను అంగీకరించను. నేను ప్రస్తుతం ఒంటరిగా సంతోషంగా ఉన్నాను. నా తల్లిదండ్రులు వరుడి కోసం వెతుకులాటలో లేరు..! అని కూడా తమన్నా తనపై తప్పుడు ప్రచారాన్ని ఖండించారు.

**ప్రస్తుతం ఒంటరిని...**

నేను ప్రస్తుతం ఒంటరిగా ఉన్నాను.. ఒకవేళ ప్రేమలో పడ్డాను అంటే అది కేవలం సినిమాలతో మాత్రమే. నిరంతరం సినిమాల్లో నటించేందుకు వెతుకుతూనే ఉంటాను. అసలు ఈ ఊహాగానాలు ఎక్కడి నుంచి పుట్టుకొస్తాయో కానీ ఒక్కటీ నిజం కాదు. నేను నా మార్గంలో వెళుతున్నాను. ఒకవేళ గౌరవనీయమైన వివాహవ్యవస్థలోకి అడుగుపెడితే కచ్చితంగా అందరికీ చెబుతాను. నాపై తప్పుడు కథనాలు రాయడం అగౌరవం అని కూడా తమన్నా నాటి పాడ్ కాస్ట్ లో వ్యాఖ్యానించారు.

**వరుస చిత్రాలతో బిజీ..**

కెరీర్ మ్యాటర్ కి వస్తే.. తమన్నా ఇటీవల ఓదెలా 2 చిత్రంతో అభిమానులను అలరించింది. యాక్షన్ హీరో అజయ్ దేవగన్ సరసన

– రైడ్ 2 – లోను నటించింది.

ప్రస్తుతం వరుస చిత్రాలతో మిల్కీ బిజీ బిజీగా ఉంది. బాలీవుడ్ లో రోహిత్ శెట్టి తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ చిత్రంలో నటిస్తున్న తమన్నా, – వి–వాన్– ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్ – అనే చిత్రంలోను నటిస్తోంది. అడవి నేపథ్యంలో రూపొందుతున్న – రేంజర్ – లో అజయ్ దేవగన్ సరసన తమన్నా ఆడిపాడనుంది. ఈ సినిమాని ఇటీవలే ప్రకటించారు.







# నాగ చైతన్య కోసం 10 కోట్ల సెట్!



యువ సామ్రాట్ నాగచైతన్య రెట్టించిన ఉత్సాహంతో కొత్త చిత్రాన్ని పూర్తి చేస్తోన్న సంగతి తెలిసిందే. %–%తం డేల్%–% తో 100 కోట్ల క్లబ్ లోకి అడుగు పెట్టిన చైతన్య కార్తీక్ దండుతో అంతకు మించిన భారీ సక్సస్ అందు కోవాలని కసితో పని చేస్తున్నాడు. ఇద్దరి కాంబినేషన్ లో ఓ మిస్టికల్ థ్రిల్లర్ భారీ అంచనాల మధ్య తెరకెక్కుతోంది. ఇప్పటికే చాలా భాగం షూటింగ్ పూర్తయింది. సినిమా కోసం ప్రత్యేకమైన సెట్లు ఎన్నో నిర్మించారు. స్టోరీ అంతా భారీ సెట్లను డిమాండ్ చేయడంతో అందుకు తగ్గట్టు సెట్టు నిర్మించి షూటింగ్ పూర్తి చేస్తున్నారు.సిటీలో వివిధ ప్రాంతాల్లో చిత్రీకరణకు అనుగుణంగా పలు సెట్లు ఎన్నో నిర్మించారు. అన్నింటికన్నా? గుహ సెట్ ఇప్పటికే హైలైట్ అవుతుంది. నిధి అన్వేషణలో భాగంగా సాగే సన్నివేశాలు ఆద్యంతం ఎంతో ఆసక్తికరంగా చిత్రీకరించినట్లు యూనిట్ వర్గాల నుంచి లీకులందాయి. వాటిలో చైతన్య పెర్ఫార్మెన్స్ వైవిధ్యంగా ఉంటుందని...థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో ప్రేక్షకులు కొత్త అనుభూతికి లోనవుతారని ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో తాజాగా సినిమా కోసం మరో భారీ సెట్ నిర్మిస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది.

10 కోట్ల బడ్జెట్ తో రామోజీ ఫిలిం సిటీలో మరో సెట్ నిర్మిస్తున్నారుట. గుహ సెట్ కు కంటున్యూటీ సన్ని వేశాలు కొన్నింటిని ఇందులో చిత్రీకరించనున్నారుట. వాటితో పాటు మరికొన్ని కొత్త సన్నివేశాలు ఇందు లో చిత్రీకరించనున్నారని చిత్ర వర్గాల నుంచి తెలిసింది. నాగచైతన్య సినిమాలకు సంబంధించి ఇన్ని భారీ సెట్ల నిర్మాణం అన్నది ఈ సినిమా కే చోటు చేసుకున్నట్లు కనిపిస్తుంది. గతంలో చాలా సినిమాల్లో సెట్ సన్నివేశాలున్నాయి. కానీ ఈ సినిమా లో సెట్ల కోసం కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు. 10 కోట్లతో ఓ సెట్ నిర్మాణం అన్నది చైతన్య కెరీర్ లో ఇదే తొలిసారి. ఈ సినిమాలో చైతన్య లుక్ కూడా డిఫరెంట్ గా ఉంటుంది. ఇప్పటికే పోనీ టెయిల్ లుక్ లో ఆకట్టుకుంటోన్న సంగతి తెలిసిందే. ఆఫ్ ది కెమారా లో లీకైన పిక్స్ ద్వారా విషయం అర్దమవుతుంది. సినిమాకు సంబంధించి ఇంకా ఎలాంటి పిక్స్ రిలీజ్ చేయలేదు. చిత్రీకరణ ఓ కొలిక్కి వచ్చిన అనంతరం ప్రచారం పనులు మొదలు పెట్టే అవకాశం ఉంది.